


దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 160 గురువారం 12-06-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

# కేసీఆర్‌ది తెలంగాణ ద్రోహుల కుటుంబం

## నేనున్నంత వరకు కేసీఆర్ ఫ్యామిలీని కాంగ్రెస్‌లోకి రానివ్వ

- దుష్మన్ పరివారానికి కాంగ్రెసలో జాగా లేదు - వారిది సెల్ఫ్ క్రియేషన్.. కవితది ఫ్యామిలీ డ్రామా
- ఇప్పుడు ఆమె కూడా దయ్యంగా మారిపోయారా? - మోదీ చదివిన బడిలోనే నేనూ చదివా
- మంత్రులకు పనిభారం ఎక్కువైతే తగ్గిస్తా - రాహుల్‌ది, నాది 'రేర్' కాంబినేషన్ - 2 రోజుల్లో 'కాళేశ్వరం'పై ప్రజలకు వివరిస్తా
- తెలంగాణ అభివృద్ధిని కిషన్‌రెడ్డే అడ్డుకుంటున్నారు - మీడియాతో ఇష్టాగోష్ఠిలో సీఎం రేవంత్‌రెడ్డి

**న్యూఢిల్లీ, జూన్ 11:** "నేను ఉన్నంత వరకు కేసీఆర్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీలో చోటు లేదు" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్‌ది తెలంగాణ ద్రోహుల కుటుంబమన్నారు. కేసీఆర్ కుటుంబానిది సెల్ఫ్ క్రియేషన్ అని, కవితది ఫ్యామిలీ డ్రామా అని ఆరోపించారు. ప్రజల్లో బీఆర్ఎస్, కల్వకుంట్ల కుటుంబంపై చర్చ లేకపోతే అందరి దృష్టిని తమవైపు తిప్పుకొనేందుకు ఆ కుటుంబం సెల్ఫ్ క్రియేషన్ చేస్తుందని చెప్పారు. అందులో భాగంగానే కవిత ఫ్యామిలీ డ్రామాకు తెరలేపారని చెప్పారు. "అసెంబ్లీ రౌడీ సినిమాలో బాషా క్యారెక్టర్‌ను చూస్తే కేసీఆర్ కుటుంబంలోని పాత్రలు అర్థమవుతాయి. బాషాలా కేసీఆర్, కేటీఆర్, కవిత, హరీశ్ సమయానికి తగిన పాత్రలు పోషిస్తున్నారు. అమాయకుడిని టార్గెట్ చేసి తమలో తాము కొట్టుకుంటున్నట్లు నటిస్తుంటారు. అలాగే ప్రజల్ని అమాయకులుగా భావించి ఈ కుటుంబం తమలో తాము గొడవ పెట్టుకున్నట్లు నటిస్తోంది. అందరూ కలిసి కాళేశ్వరం కమిషన్ దగ్గరకు పోయి ఆందోళన చేయడం చూస్తుంటేనే అదో డ్రామా అని అర్థమైపోతుంది. ఇంత కాలం కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయని చెప్పిన కవిత.. ఈ రోజు వాళ్లతో కలిసి కనిపించింది. అంటే కవిత కూడా దెయ్యంగా మారిపోయారా? ఆమే సమాధానం చెప్పాలి. నాకు ముందే తెలుసు కాబట్టి.. కేసీఆర్ కుటుంబమే కొరివి దెయ్యాలని చెప్పాను. అందుకే నేను ఉన్నంత వరకు కాంగ్రెస్ పార్టీలో కేసీఆర్ కుటుంబానికి చోటు లేదు. తెలంగాణకు కేసీఆర్, ఆయన కుటుంబం దుష్మన్. అలాంటి దుష్మన్ పరివారానికి కాంగ్రెస్ పార్టీలో జాగా లేదు" అని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాష్ట్రాభివృద్ధి కోసం ఎన్ని వందల సార్లయినా ఢిల్లీకి వస్తానన్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం ఢిల్లీలో ఉన్నప్పుడు ఇక్కడికి రాకపోతే ఇంకెక్కడికి వెళ్తారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలు ఎర్రవెల్లి ఫాంహౌంసకు ఎందుకు వెళుతున్నారని నిలదీశారు. ఏబీవీపీ నుంచి తాను డ్రాపౌట్ విద్యార్థిని కాదని, ఎలివేట్ విద్యార్థినని చెప్పారు. 'మోదీ బడిలో నేను చదవలేదు. మోదీ చదివిన బడిలోనే నేనూ చదివాను' అని రేవంత్ తెలిపారు. మంత్రివర్గంలో ఎవరికైనా పనిభారం ఎక్కువనిపిస్తే తగ్గిస్తానన్నారు. హైదరాబాద్ వెళ్లిన తర్వాత సమీక్ష నిర్వహిస్తానని, అవసరమైతే మార్పులు చేస్తామని చెప్పారు. కొత్త మంత్రులకు తన దగ్గర ఉన్న శాఖలే కేటాయిస్తానన్నారు. కుల గణన ఆధారంగా రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని తెలిపారు. స్థానిక సంస్థల్లోనూ రిజర్వేషన్లు అమలు చేస్తామని, కేంద్రం చట్టం చేయకుంటే కాంగ్రెస్ పార్టీ సీట్ల కేటాయింపులోనైనా రిజర్వేషన్లు అమలు చేస్తామని స్పష్టత ఇచ్చారు. ప్రభుత్వ కార్యదర్శుల్లోనూ సామాజిక న్యాయం పాటిస్తున్నామని, 29 ప్రభుత్వ శాఖల్లో 80 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ అధికారులను నియమించామని తెలిపారు. బీఆర్ఎసపై ఏనాడూ కక్ష పూరిత రాజకీయాలు చేయలేదన్నారు. రాహుల్ గాంధీతో తనది రేర్ కాంబినేషన్ అన్నారు. రేర్ అంటే 'రాహుల్-రేవంత్' అని అభివర్ణించారు. కుల గణన అమలు గురించి వివరించేందుకే ఢిల్లీ వచ్చానన్నారు. కుల గణనలో తెలంగాణ మోడల్ దేశానికే రోల్ మోడల్‌గా మారిందని తెలిపారు. రాహుల్, ఖర్గే, కేసీ వేణుగోపాల్ నేతృత్వంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు తెలంగాణ కుల గణన తీరు తెన్నులను వివరించానని తెలిపారు.

**కుల గణన సర్వే 97 శాతం పూర్తి..**

కుల గణన సర్వేను 97 శాతం పూర్తి చేశామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ రాజకీయ స్వలాభం కోసమే అసత్య ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. కుల గణన సర్వేలో తన ఇంటికి ఎవరూ రాలేదన్న కిషన్‌రెడ్డి వ్యాఖ్యలపై అసహనం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధుల ఇళ్లలో కుల గణన సర్వే ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించాలని హైదరాబాద్ కలెక్టర్‌కు తానే స్వయంగా సూచించానని తెలిపారు. కుల గణనలో భాగంగా ఇంటింటి సర్వే 60 రోజులు నిర్వహించామని, అప్పటికీ ఎవరైనా మిగిలితే ప్రత్యేకంగా నమోదు కేంద్రాలు ఏర్పాటు చేశామని, టోల్ ఫ్రీ నంబర్లు ఇచ్చామని గుర్తు చేశారు. ఇంటింటి సర్వేలోనే 96 శాతం పూర్తయిందని, ప్రత్యేక కేంద్రాలు, టోల్ ఫ్రీ నంబర్ల ద్వారా ఒకశాతం నమోదు చేసుకున్నారని, మొత్తం 97 శాతం సర్వే పూర్తయిందని తెలిపారు. నిజంగా కిషన్‌రెడ్డికి తన వివరాలు నమోదు చేసుకోవాలని ఉంటే, టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసినా సరిపోయేదని చెప్పారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణలో సామాజిక సమీకరణలు అమలు చేశామన్నారు. కేసీఆర్ మంత్రివర్గంలో 8 మంది రెడ్లు, నలుగురు వెలమ, ఒక కమ్మ, ఒక ఎస్సీ, ఒక ఎస్టీ సామాజిక వర్గానికి చోట్లు కల్పించారని.. దాదాపు 40 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు ఒక్కో పదవి ఇచ్చారని విమర్శించారు. తాము మాత్రం ఎస్సీల్లో నలుగురికి మంత్రి పదవులు, స్పీకర్ పదవి ఇచ్చామని చెప్పారు.



## వివేక్‌కు గనులు, ఉపాధి కల్పన

- అడ్లూరికి ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమం
- వాకిటికి పశుసంవర్ధకం, యువజన, క్రీడలు
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- ప్రస్తుత మంత్రుల శాఖల్లో మార్పులు లేవు



**హైదరాబాద్, జూన్ 11:** ముగ్గురు కొత్త మంత్రులకు శాఖలు ఖరారయ్యాయి. గడ్డం వివేక్ వెంకటస్వామికి గనులు, కార్మిక ఉపాధి కల్పన శాఖలను కేటాయించారు. వాకిటి శ్రీహరికి పశు సంవర్ధకంతో పాటు.. యువజన, క్రీడల శాఖ.. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగులు, వృద్ధుల సంక్షేమంతో పాటు.. ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖలను కేటాయించారు. ఈ మేరకు బుధవారం రాత్రి ప్రభుత్వం జీవో-131ని విడుదల చేసింది. కొత్తగా ముగ్గురు మంత్రులు ప్రమాణ స్వీకారం చేసినప్పటికీ.. వెంటనే శాఖలు కేటాయింపు జరగకపోవడంపై ఎవరికి ఏ శాఖలు కేటాయిస్తారనే అంశంపై సర్వత్రా నెలకొన్న ఉత్కంఠకు ప్రభుత్వం తెరదించింది. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు నేపథ్యంలో ప్రస్తుత మంత్రుల శాఖల్లో మార్పులుంటాయనే ప్రచారం జోరుగా సాగుతోందని, అందుకే సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లారనే ప్రచారం జరిగింది. అయితే.. ముఖ్యమంత్రి రేవంత్ తన వద్ద ఉన్న శాఖల్లోంచే కొత్తవారికి సర్దుబాటు చేశారు. పాత మంత్రుల శాఖల్లో ఎలాంటి మార్పులు చేయలేదు. కాగా.. మునిసిపల్, హోం, విద్య, మరికొన్ని శాఖలు సీఎం వద్దే ఉన్నాయి. తదుపరి జరిగే మంత్రివర్గ విస్తరణ తర్వాత.. సీఎం ఈ శాఖలను కొత్త మంత్రులకు కేటాయించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత మంత్రుల వద్ద ఒకటికంటే ఎక్కువ శాఖలున్నాయి. కొత్త మంత్రులకు కూడా అదే తరహాలో కేటాయింపులు చేయడం గమనార్హం..! కొత్తగా రాష్ట్రమంత్రి వర్గంలోకి వచ్చిన గడ్డం వివేక్ ఓ ప్రత్యేకతను చాటుకున్నారు. ఆయన తండ్రి గడ్డం వెంకటస్వామి(కాకా) కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా పనిచేశారు. వివేక్ అన్న.. ప్రస్తుతం బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ కూడా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో.. కాంగ్రెస్ హయాంలో రాష్ట్ర కార్మిక మంత్రిగా పనిచేశారు. ఇప్పుడు వివేక్ కూడా అదే శాఖకు ప్రాతినిధ్యం వహిస్తుండడం గమనార్హం..! రాష్ట్రంలో 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ ఏర్పడిన తరువాత సీఎం మినహా 11 మందితో మంత్రివర్గం కొలువుదీరింది. ఆ తర్వాత మంత్రివర్గ విస్తరణపై తీవ్ర చర్చ జరిగినా.. అదిగో-ఇదిగో అంటూ రాజకీయవర్గాల్లో ప్రచారం జరిగింది. చివరికి ముగ్గురు కొత్త మంత్రులను నియమించారు. దీని వెనక భారీ కసరత్తే జరిగిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. సామాజిక సమీకరణాలు, రాజకీయ పరిస్థితులను బేరీజు వేసుకుని, కొత్త మంత్రుల పేర్లను ఖరారు చేసినట్లు పేర్కొంటున్నాయి. అయితే.. కొత్త మంత్రుల రాకతో.. పాతవారి శాఖల్లో మార్పులుంటాయని ప్రచారం జరిగింది. అలాంటిదేమీ లేకపోవడంతో సీనియర్లుఊపిరి పీల్చుకున్నారనే చర్చ జరుగుతోంది.

## ప్రపంచ నైపుణ్య రాజధానిగా తెలంగాణ

**2030కల్లా శిక్షణ పూర్తికి.. స్ప్రింగ్ సెమీ కండక్టర్స్ అంగీకారం: శ్రీధర్‌బాబు**

**హైదరాబాద్, జూన్ 11:** తెలంగాణను 'ప్రపంచ నైపుణ్య రాజధాని'గా మార్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్న యూకేకు చెందిన సెమీ కండక్టర్ దిగ్గజ సంస్థ 'ఆర్మ్ హోల్డింగ్స్' ప్రతినిధులతో బుధవారం ఆయన సచివాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణలో ఉన్న అనుకూలతలు, పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను గురించి సంస్థ ప్రతినిధులకు వివరించారు. సెమీ కండక్టర్ల తయారీ, డిజైనింగ్‌లో దిగ్గజ సంస్థగా ఉన్న ఆర్మ్ హోల్డింగ్స్ రాష్ట్రంలో పెట్టుబడులకు ఆసక్తి చూపించడం తమ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. 'తెలంగాణ రైజింగ్'లో భాగస్వామ్యయ్యేందుకు ముందుకొచ్చినందుకు ఆ సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణకు యువతే పెద్ద ఆస్తి అని.. వారిలో ప్రతిభకు కొదువలేదని, కొంచెం సానబెడితే మెరికల్లా తయారవుతారని వివరించారు. మలేసియాకు చెందిన 'స్ప్రింగ్ సెమీ కండక్టర్స్' సీఈవోతోనూ మంత్రి సమావేశమయ్యారు. "

## కేసీఆర్ ఫాంహౌస్‌లో జారిపడ్డ పల్లా

- విరిగిన ఎడమ తుంటి..
- యశోద ఆస్పత్రిలో శస్త్రచికిత్స
- పరామర్శించిన కేసీఆర్



**హైదరాబాద్ సిటీ/జనగామ, జూన్ 11:** బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి గాయపడ్డారు. బుధవారం ఉదయం సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫాంహౌసలో బాత్‌రూమ్‌లో కాలుజారి పడ్డారు. దీంతో ఆయన తుంటికి బలమైన గాయమైంది. వెంటనే చికిత్స కోసం సోమాజిగూడలోని యశోద ఆస్పత్రికి తరలించారు. పరీక్షలు చేసిన వైద్యులు శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించి సాయంత్రం ఆపరేషన్ చేశారు. పల్లాకు ఆరు వారాలపాటు విశ్రాంతి అవసరమని సూచించారు. కాగా, బుధవారం కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు హాజరైన కేసీఆర్.. అనంతరం యశోద ఆస్పత్రికి వెళ్లి రాజేశ్వర్‌రెడ్డిని పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. కేసీఆర్ వెంట హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, సంతోషకుమార్ ఉన్నారు.

# "జర్నలిజం కాదు పచ్చి బ్రోకరిజం"

## మేతకు అనుకూలంగా కూతలు కూసేది జర్నలిజం కాదు బ్రోకరిజం, బ్రోతలిజం

- జర్నలిస్టు సంఘాలకు ఓ దృక్పథం ఉండాలి
- స్త్రీల పట్ల కనీసం మహొన్నత భావం లేని వాళ్లు జర్నలిస్టులు అంటే! ఇక జర్నలిస్టు వ్యవస్థ మనుగడ ప్రశ్నార్థకమే అనే ప్రమాదగంటికలు మోగుతున్నాయి
- స్ట్రీట్ గుండాలు,గాంజాబ్యాచ్, డ్రగ్స్ మాఫియా, చైన్ స్నాచర్స్ కు జర్నలిస్టులకు ఎ నలిస్టులకు కనీసం
- తేడా లేకుండా పోలీస్ లు గొర్రెల్లా ఈడ్చుకెళ్లి రిమాండ్ లో వేసేస్తే, దుర్మార్గులకు సానుభూతి గా జర్నలిస్ట్ సంఘాల నిరసన సెగలు నవ్వుదురు గాక నాకేమిటి సిగ్గు అన్నట్లుగా ఉన్నాయి...

"జగన్ మీడియానా, చంద్రబాబు మీడియానా మోడీ మీడియానా లేక రాహుల్ మీడియానా ఏదైతేనేమి అందులో పని చేసే జర్నలిస్టులు ఎనలిస్టులకు రాసే రాతలు మాట్లాడే మాటలకు నైతికత, సామాజిక బాధ్యత, ప్రాపంచిక దృక్పథం ఉండాలి, సమాజం లో బ్రతకడానికి మనుషులు విభిన్న వృత్తులను ఎన్నుకుంటారు, అయితే జర్నలిజం వృత్తిలో ఉన్నోళ్లు ఫోర్తు ఎస్టేట్ లో ఉన్నాం అనే కనీసం సోయిని మర్చిపోయి రాజకీయ పార్టీల నాయకుల మనస్సు గెలిచే ప్రయత్నం లో మేతకు అనుకూలంగా కూతలు కూస్తున్నారు. ఏ సంస్థ లో పనిచేసినప్పటికీ స్త్రీల పట్ల కనీసం పూజ్య భావన లేకుండా సాక్షి ఛానల్ డిబేట్ లో ఎనలిస్ట్ కృష్ణం రాజు యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావులు అమరావతి స్త్రీలపట్ల మాట్లాడిన సంభాషణ వారిద్దరికుండే జ్ఞాన పరిణతి కి భిన్నంగా కురుచబుద్ధిని తెలియజేస్తోంది.

మిగతా 7లో...



**వి, అయోధ్య రామయ్య**
ఎడిటర్ :
వాస్తవమే గమ్యం!గమనం!!

## కేటీఆర్.. వీపు సాపు చేస్తరు జాగ్రత్త!

- ఇప్పటికైనా భాష మార్చుకో: మేడిపల్లి
- సీఎంపై చిల్లర వ్యాఖ్యలు సహించబోం: కాల్వ సుజాత
- బీసీలను మోసం చేస్తున్న ఆర్.కృష్ణయ్య: ఈరవత్రి

**హైదరాబాద్/న్యూఢిల్లీ, జూన్ 11:** కేటీఆర్ భాషను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వ్యాఖ్యానించారు. అమెరికాలో చదివి, ఉద్యోగం చేసి వచ్చిన కేటీఆర్ భాష విని వీధి రౌడీలు సైతం సిగ్గుపడతారన్నారు. ఇప్పటికైనా భాష మార్చుకోని పక్షంలో తెలంగాణ ప్రజలు వీపు సాపు చేస్తరు.. జాగ్రత్త అంటూ హెచ్చరించారు. కేటీఆర్ అచ్చోసిన ఆంబోతులా రంకెలువేస్తూ సీఎం రేవంత్ రెడ్డిని పరుష పదజాలంతో తూలనాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ తప్పు చేసినందునే కాళేశ్వరం కమిషన్ ఆయనను విచారణకు పిలిచిందన్నారు. తమ అవినీతి బయటపడుతుందనే బీఆర్ఎస్ నేతలు గగ్గోలు పెడుతున్నారని మండిపడ్డారు. సీఎం రేవంత్‌పై చిల్లర మల్లర మాటలు మాట్లాడితే ఇక సహించబోమంటూ కేటీఆర్‌నుద్దేశించి టీపీసీసీ అధికార ప్రతినిధి, ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్‌సర్పన్ కాల్వ సుజాత హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ నేతలు ఇప్పటికైనా ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవు పలికారు. రాహుల్ గాంధీ ఒత్తిడి వల్లే కేంద్రంలో బీజేపీ కులగణన చేస్తోందని ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ అన్నారు. 40 ఏళ్లుగా పోరాడిన ఆర్.కృష్ణయ్య.. బీజేపీలో ఉంటూ బీసీలను మోసం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. సహకార ఉద్యమంలో యువతకు భాగస్వామ్యం కల్పించేందుకు దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో డిగ్రీ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి తెలిపారు. ఇందుకోసం హైదరాబాద్‌లోని నిజాం కళాశాల నుంచి 120 మంది డిగ్రీ విద్యార్థులను ఎంపిక చేశామన్నారు. కాళేశ్వరం కమిషన్ ఎదుట కేసీఆర్ విచారణకు హాజరు కావడాన్ని కేటీఆర్ జీర్ణించుకోలేకపోతున్నారని, పిచ్చికుక్కలా రోడ్డుపై మొరుగుతున్నారని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.

# ఆరోగ్యం విలాసం కాదు జీవించే హక్కులో భాగం



గుండె మార్పిడి ఖర్చుపై రీయింబర్స్‌మెంట్ నిరాకరణకు బాంబే హైకోర్టు గట్టి చురక.ఆరోగ్యం విలాసం కాదు ు అది మౌలిక హక్కు, ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కును కాలరాయలేరని బాంబే హైకోర్టు తాజా తీర్పులో పేర్కొని దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది ఉద్యోగులకు, పెన్షనర్లకు పెద్ద ఉపశమనం కల్గించిందని సీసీజీజీఓఓ జాతీయ ఛైర్మన్ వి. కృష్ణ మోహన్ హర్షం వ్యక్తంచేశారు. ప్రభుత్వం లీగల్ లిటిగేషన్ కొనసాగించి మరింత జాప్యం చేయకుండా అందరికీ వర్తింప చేయాలని కోరారు.సెంట్రల్ ఎక్సైజ్ శాఖలో పనిచేసిన అనిరుధ్ ప్రతాప్‌రాయ్ నాన్సీ పదవీ విరమణ అనంతరం తీవ్రమైన గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. ముంబయిలోని ఏ సీజీహెచ్ఎస్ ఎంపానల్డ్ ఆసుపత్రిలోనూ గుండె మార్పిడి సౌకర్యం అందుబాటులో లేకపోవడంతో, ఆయన అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేట్ ఆసుపత్రిలో రూ. 30 లక్షల ఖర్చుతో శస్త్రచికిత్స చేయించుకున్నారు.అయితే, కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం (సీజీహెచ్ఎస్) కేవలం రూ. 1.6 లక్షలే రీయింబర్స్ చేసింది. మిగిలిన మొత్తాన్ని తిరస్కరించడంతో, అనిరుధ్ నాన్సీ హైకోర్టును ఆశ్రయించారు.

**తీర్పులో కోర్టు చేసిన ముఖ్య పరిశీలనలు:**

1. ప్రాణాలను కాపాడే చికిత్సను "ప్రణాళిక ప్రకారం" అనలేరు.గుండె మార్పిడి అనేది అత్యవసర శస్త్రచికిత్స. దీన్ని ప్రణాళికబద్ధంగా చేయదలచుకున్నదిగా భావించడం అసహజం అని కోర్టు పేర్కొంది.2. ఆరోగ్యం హక్కు %-% జీవన హక్కులో భాగం.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం, జీవించే హక్కులో ఆరోగ్య సేవలు కూడా భాగమే. ఈ సందర్భంలో రీయింబర్స్‌మెంట్ నిరాకరణ జీవన హక్కును ఉల్లంఘించటమే అని కోర్టు తేల్చింది.3. వైద్య సేవల లోపాన్ని ప్రజలు భరించరాదు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలు అందుబాటులో లేకపోతే, నిబంధనల పేరుతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన వారిని శిక్షించటం అన్యాయం అని కోర్టు స్పష్టం చేసింది.4. నియమాల కంటే మానవతా విలువలకు ప్రాధాన్యత.హై పవర్ కమిటీ యాంత్రికంగావ్యవహరించిందని కోర్టు వ్యాఖ్యానించింది. నియమాల కంటే మానవీయ కోణం ముఖ్యమని హితవు పలికింది.

**తుది తీర్పు:**

పిటిషనర్‌కు రూ. 22,08,440/- రీయింబర్స్ చేయాలి.సంవత్సరానికి 9% వడ్డీ చెల్లించాలి.4 వారాలలోపు మొత్తం చెల్లించాలని ఆదేశం.సీజీహెచ్ఎస్ వ్యవస్థపై కోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది.తీర్పు ప్రాధాన్యంఈ తీర్పు ద్వారా ప్రభుత్వ విధానాలలో మానవతా స్పర్శ అవసరమని మరోసారి న్యాయవ్యవస్థ గుర్తు చేసింది. శాసన నియమాలకు లోబడి ఉన్నా, మౌలిక హక్కులకు అనుగుణంగా వాటిని సర్దుబాటు చేయాల్సిన అవసరం ప్రభుత్వం ముందు ఉంది.పెన్షనర్లు, వృద్ధులు తమ ప్రాణాలను కాపాడుకోవడమే కాకుండా, గౌరవంతో బతికే హక్కు కోసం న్యాయాన్ని ఆశ్రయించాల్సిన పరిస్థితి రావడం, ప్రభుత్వ విధానాలపై కొత్త ఆలోచనలకు నాంది పలుకుతోంది.వి. కృష్ణ మోహన్ జాతీయ ఛైర్మన్, కేంద్ర ప్రభుత్వ గెజిటెడ్ ఆఫీసర్స్ ఆర్గనైజేషన్స్ కాన్ఫెడరేషన్ (సీసీజీజీఓఓ),కార్యదర్శి, ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టాప్రా)9182189533%kmdrdo@gmail.co

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉర్దూ మీడియం ఉర్సులో బడి బాట,కార్యక్రమం

## సదర్ మదర్సా ఖవాజా జహీరుద్దీన్ మరియు ఇతరుల ప్రసంగం



**తొలి సమయం వరంగల్ జూన్ 11**

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉర్దూ మీడియం ఉర్స్ జాగీర్ వారిచే బడి బాట మరియు గ్రామసభ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా, గత ఒక సంవత్సరం పాఠశాల పనితీరు మరియు కార్యక్రమాలతో కూడిన ఉర్దూ బ్రోచర్‌ను స్థానిక 41 డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి పోసాల పద్మ విడుదల చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పోషాల పద్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, స్థిరత్వం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. మదర్సాలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ఉపాధ్యాయులు అన్ని ప్రయత్నాలు చేయాలని ఆయన అభ్యర్థించారు. ఈ సందర్భంగా, సదర్ మదర్సా ప్రాథమిక పాఠశాల,ఖవాజా జహీరుద్దీన్ మాట్లాడుతూ, అన్ని ప్రభుత్వ ఉర్దూ మదర్సాలు ప్రజా ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాలు ,స్థానిక ప్రభావవంతమైన నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్వచ్ఛంద సంస్థలు మరియు మహిళా సంఘాలను కలవడం ద్వారా ఉర్దూ మదర్సాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నాయని అన్నారు.బడ్డీ బాటా కార్యక్రమం ప్రకారం, ఉర్దూ ఉపాధ్యాయులు స్థానిక ప్రాంతాలలో ఇంటింటికీ వెళ్లి వివరాలను పొందడానికి చాలా కృషి మరియు శ్రద్ధతో పనిచేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సౌకర్యాలు కల్పించడంతో పాటు, నాణ్యమైన విద్యను అందించడానికి సాధ్యమైన ప్రతి ప్రయత్నం జరుగుతోందని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎటువంటి రుసుము లేకుండా ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోట్‌బుక్‌లు, ఉచిత స్కూల్ యూనిఫాంలు మరియు మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు, అందించబడుతున్నాయి. అదేవిధంగా, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లోని ప్రముఖ సంస్థల సహకారంతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్‌ను కూడా ప్లాన్ చేస్తున్నారు, తద్వారా విద్యార్థులు తెలుగు మరియు ఇంగ్లీషుతో పాటు వారి గణిత నైపుణ్యాలను ,మెరుగు పరుచుకోవచ్చు.ఈ సందర్భంగా, ప్రతినిధి కార్పొరేటర్ పోసాల స్వామి, ఉపాధ్యాయులు వసీమా పర్వీన్, తెలుగు ఉపాధ్యా యుడు బెర్రీ స్వామి, ఆంగ్ల ఉపాధ్యాయుడు భండారి భాస్కర్, ముహమ్మద్ ఖ్వాజా నజీముద్దీన్ మరియు తదితరులు హాజరయ్యారు.

# ఇదేళ్లలోపు ఉన్న చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలి

**అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు చదువుతో పాటు పోషణ**

**హనుమకొండ జిల్లా ములుకనూరు లో అమ్మ మాట-అంగన్వాడీ బాట కార్యక్రమ ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**తొలి సమయం వరంగల్ జూన్ 11**

హనుమకొండ ఇదేళ్లలోపు ఉన్న చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూర్ లోని ఐదో అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో అమ్మ మాట -అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభి ంచారు. అంగన్వాడీ కేంద్రంలో చదువుతున్న చిన్నారుల తల్లులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. చిన్నారులు పాటలు, నేర్చుకున్న పాఠ్యాంశాలను చెప్పారు. అంగన్వాడీ టీచర్ శోభారాణి అంగన్వాడీ పాఠశాలలో చేపట్టిన వివిధ కార్యక్రమాలను కలెక్టర్ కు వివరించారు.జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేందుకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నామని, అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారుల నమోదు శాతాన్ని పెంచేందుకు అమ్మ మాట-అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 0-5 సంవత్సరాల చిన్నారులు అంగన్వాడి కేంద్రాలలో చేర్పించాలని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో చదివే చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు చదువుతో పాటు సరైన పోషణ ఆహారాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. పాఠ్య పుస్తకాలు ప్రభుత్వం పంపిణీ చేస్తున్నామన్నారు. చిన్నారులు ఇష్టపడే పౌష్టికాహారాన్ని అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడి టీచర్లకు వివిధ అంశాల్లో శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. చిన్నారుల అసలైన బరువును అంగన్వాడీ టీచర్లు తెలియజే యాలన్నారు.అసలైన బరువు తెలిస్తే వాళ్లకు పౌష్టికాహారం ఎంత అందించవచ్చు అనేది తెలుస్తుందన్నారు. పిల్లల బరువు, ఎత్తు గురించి అంగన్వాడి టీచర్లు, చిన్నారుల తల్లిదండ్రులు దృష్టి పెట్టాలన్నారు. సమావేశం అనంతరం అంగన్వాడి



కేంద్రంలోని చిన్నారులతో కలిసి జిల్లా కలెక్టర్ భోజనం చేశారు.అంగన్వాడి కేంద్రం ఆవరణలో కలెక్టర్ మొక్క నాటి నీళ్లు పోశారు. ఇదే ప్రాంగణంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు స్కూల్ యూనిఫామ్స్ కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, స్థానిక తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఇతర అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన జులై 7న ఎమ్మార్పిఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలకు పిలుపు

## మహబూబాబాద్ జిల్లా కో ఇంచార్జ్ ఇసినేపల్లి అశోక్ మాదిగ



**తొలి సమయం దంతాల పెల్లి జూన్ 11:**

మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంఘాల సంస్థాగత నిర్మాణం కోసం దంతాలపల్లి కేంద్రంగా ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశం స్దానిక ప్రభుత్వ పాఠశాలలో దంతాలపల్లి అధ్యక్షులు సోమారపు లింగయ్య మాదిగ అధ్యక్షతన జరగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రెండు అనుబంధ సంఘాల మహబూబాబాద్ జిల్లా కో ఇంచార్జ్ ఇసినేపల్లి అశోక్ మాదిగ హాజరై మాట్లాడుతూ గ్రామ గ్రామాన జులై 7న గ్రామ కమిటీలు గద్దెలు నిర్మించి అంగరంగ వైభవంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని తెలియజేశారు. మహబూబాబాద్ జిల్లా అంతటా నూతన దిమ్మల నిర్మాణం చేసుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శాగంటి రమేష్ మాదిగ ఎమ్మెస్పి సీనియర్ నాయకులు మిడతపల్లి వెంకన్న మాదిగ కొత్తపల్లి మధు మాదిగ మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి వెంకన్న మాదిగ మండల కార్యదర్శి యాసరపు. కమలాకర్ మాదిగ మండల అధ్యక్షులు దర్శనల. వెంకన్న తప్పెట్ల శంకర్ మాదిగ రంపక. వెంకన్న మాదిగ మద్దిరాల. ఎల్లయ్య మాదిగ మిడతపల్లి. వెంకన్న మాదిగ మద్దిరాల.పరశురాములు సోమారపు. భార్గవ్ మాదిగమందుల.పరూశరాములుతదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో ఎర్రవెల్లి నివాసంలో ఆయన వెంట

**తొలి సమయం వరంగల్ జూన్ 11**



కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పినాకి చంద్రఘోస్ ముందు హాజరయ్యేందుకు బయలుదేరిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఎర్రవెల్లి నివాసం నుంచి బయలుదేరిన ఆయన వెంట బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి,మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ తదితర ప్రముఖులు ఉన్నారు.

# ఉర్దూ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నయీమ్ పాషా జన్మదిన వేడుకలు



**తొలి సమయం వరంగల్ జూన్ 11**

వరంగల్ తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ మండి బజార్ లోని జిల్లా కార్యాలయంలో సీనియర్ వీడియో జర్నలిస్ట్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యుడు నయీమ్ పాషా పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో ఉర్దూ జర్నలిస్టుల అధ్యక్షుడు మహమ్మద్ సాజిద్ పాషా నయీమ్ పాషాని శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.అదేవిధంగా మైనార్టీ జర్నలిస్టులు కూడా శాలువాలు కప్పడం జరిగింది ఆయన జర్నలిజంలో చేసిన సేవలను స్మరించుకుంటూ, ఫెడరేషన్ సభ్యులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు నయీమ్ పాషా జర్నలిజం సేవలను కొనియాడుతూ,యువ జర్నలిస్టులకు ఆయన ప్రేరణగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం పాల్గొన్న టీ యు డబ్లు జె ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉర్దూ జర్నలిస్టుల అధ్యక్షులు మహమ్మద్ సాజిద్ పాషా ఉప ఉపాధ్యక్షు మహమ్మద్ మున్వర్,ఉప కార్యదర్శి మహమ్మద్ మాశుక్, మహమ్మద్ రియాజ్,కార్యవర్గ సభ్యులు షేక్ జావీద్, మైనార్టీ జర్నలిస్టులు మీర్జా ఫతే ఉల్లాహ్ బెగ్ మహమ్మద్ అమీర్, ఖాదర్ పాషా, మహమ్మద్ రఫీక్,ఆరోన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్**



**తొలి సమయం వరంగల్ జూన్ 11**

హనుమకొండ: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారు కనక లక్ష్మీ అనే మహిళతో కలెక్టర్ మాట్లాడారు.ఇంటి నిర్మాణానికి సంబంధించి మెటీరియల్ను ఎక్కడినుండి తీసుకువస్తున్నారు, ఎంత ఖర్చయిందని, మహిళా సంఘంలో ఉన్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మహిళా సంఘంలో తీసుకున్న డబ్బులతో ఇంటి నిర్మాణ సామగ్రిని తెచ్చుకున్నట్లు లబ్ధిదారు కలెక్టర్కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటి నిర్మాణ పనులను వేగవంతంగా చేసుకోవాలన్నారు. ఇంటి నిర్మాణానికి దశలవారీగా బిల్లులు వస్తాయి కాబట్టి త్వరగా నిర్మించుకోవాలన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో మండలంలో ప్రైస్ కమిటీ ఉండాలని, మేస్త్రీలతో సమావేశం నిర్వహించాలని ఎంపీడీవోకు సూచించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ అధికారులు సిద్ధార్థ నాయక్, రవీందర్, తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పీవీ విజ్ఞాన కేంద్రం పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

## వంగరలో పీవీ విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**తొలి సమయం వరంగల్ జూన్ 11**

హనుమకొండ: పీవీ విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తిచేయాలని సంబంధిత శాఖ అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. బుధవారం మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్వగ్రామమైన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలో నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనులు తుది దశకు చేరుకోగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనుల గురించి పర్యాటక శాఖ డిఈఈ ధన్ రాజ్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెయింటింగ్, ప్లంబింగ్, డోర్స్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. విజ్ఞాన కేంద్రంలో ఆహ్లాదాన్ని పరిచే విధంగా మొక్కలు నాటాలన్నారు. గ్యాలరీలో ఫర్నిచర్, ఫోటోలు, జ్ఞాపికలను ఏర్పాటు చేయాలన్నారు. పీవీ విజ్ఞాన కేంద్రం సమగ్ర వివరాలను తెలిపే విధంగా బ్రోచర్లను సిద్ధం చేయాలన్నారు. పీవీ విజ్ఞాన కేంద్రం తుది దశ నిర్మాణ పనులు రెండు వారాల్లో పూర్తిచేసి సిద్ధంగా ఉంచాలన్నారు. అదేవిధంగా విజ్ఞాన కేంద్రం ప్రాంగణంలో ఏర్పాటు చేసే ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వహణకు సంబంధించి మహిళా సంఘం సభ్యులకు వారం రోజుల్లో శిక్షణ ఇవ్వాలన్నారు. ఏర్పాటు చేసే క్యాంటీన్ లో ఏ ఏ ఆహార పదార్థాలు ఉండాలి, నిర్వహణ ఏ విధంగా చేయాలనే అంశాలను మహిళా సంఘం సభ్యులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, ఏఈ జీవన్ రెడ్డి, స్థానిక తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విద్యా సంవత్సరం ప్రారంభం నేపథ్యంలో

# విద్యాలయాల్లో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసి ఉంచాలి

## విద్యాలయాలలో ఏర్పాట్లపై సాంఘిక సంక్షేమ గురుకుల ప్రిన్సిపాల్స్ తో సమీక్ష నిర్వహించిన కలెక్టర్

**తొలి సమయం వరంగల్ జూన్ 11**

హనుమకొండ: 2025–26 విద్యా సంవత్సరం గురువారం నుండి ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యాలయాల్లో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసి ఉంచాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లాలోని బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ గురుకుల విద్యాలయాల ప్రిన్సిపాల్స్ జిల్లా కలెక్టర్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గురు కుల డిగ్రీ కళాశాలల్లోని వివిధ కోర్సులు, ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. గురుకుల డిగ్రీ కళాశాలలో అందిస్తున్న కోర్సులలో విద్యార్థులు చేరే విధంగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. గురుకుల విద్యాలయాల్లో ప్రభుత్వం నాణ్యమైన విద్యా బోధనతోపాటు కల్పిస్తున్న వసతులు, అత్యున్నత ప్రమాణాలు కలిగిన అధ్యాపకులతో విద్యా బోధన, క్రీడలు, కెరీర్ గైడెన్స్, ప్రాంగణ ఎంపికలతో పాటు జాతీయ, అంతర్జాతీయ విశ్వ విద్యాలయాలతో అనుసంధానం ఉన్న వివరాలను తెలియజేస్తూ గురుకులాల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు కృషి చేయా లన్నారు. గురుకులాల్లో వసతులను కల్పించేందుకు ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. మడికొండ విద్యార్థినికి ఐఐటీ ఎంట్రన్స్ లో అత్యుత్తమ ర్యాంక్మడికొండలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల విద్యార్థిని జి. సిందుజ జేఈఈ అడ్వాన్స్ లో అత్యుత్తమ ర్యాంకును సాధించినట్లు ప్రిన్సిపల్, జిల్లా సమన్వయ అధికారిణి ఉమామహేశ్వరి జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఐఐటీలో ప్రవేశాలకు సంబంధించి 336వ ర్యాంకును సింధుజ సాధించినట్లు తెలిపారు. విద్యార్థిని సాధించిన ప్రతిభను తెలియజేస్తూ రూపొందించిన



గోడపత్రికను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. పేద కుటుంబానికి చెందిన విద్యార్థినికి ఐఐటి ప్రవేశాలలో 336వ ర్యాంకు సాధించి స్ఫూర్తిగా నిలవడం పట్ల కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ గురుకుల విద్యాలయాల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్ఆర్ సి. జయశంకర్ భూపాలపల్లి

# జిల్లా ప్రధాన కార్యదర్శిగా వేల్పుల మహేందర్

## నియమించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య



**తొలి సమయం వరంగల్ జూన్ 11**

జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మలహర్ మండలానికి చెందిన వేల్పుల మహేందర్ ను నియమించామని జిల్లా అధ్యక్షులు దుంద్ర కుమార్ యాదవ్ తెలిపారు. ఈ మేరకు నియామక పత్రం అందించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో రాష్ట్ర కమిటీ అదేశాల మేరకు పని చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఎన్ హెచ్ ఆర్ సి. జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన వేల్పుల మహేందర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండల కమిటీలతో పాటు గ్రామ కమిటీలను కూడా పూర్తి చేస్తామని, సమస్యల పరిష్కారంలో పేద ప్రజల పక్షాన కృషి చేస్తానని స్పష్టం చేశారు. తనకు ఈ పదవి రావడానికి అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్ కు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోటగిరి సతీష్, రాష్ట్ర కమిటీ సభ్యులు దయ్యాల సదయ్య, మంత్రి రాకేష్, టి రవికుమార్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు దుంద్ర కుమార్ యాదవ్ తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వేల్పుల మహేందర్ నియామకంతో భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాల విద్యావంతులు,మేధావులు, సామాజిక ఉద్యమ ంకారులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందిస్తున్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

## మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి రావు



**తొలి సమయం వరంగల్ జూన్ 11**

ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు అన్నారు. ఈరోజు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు వరంగల్ ఓసిటి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లో ప్రజల నుంచి వినతులను విజ్ఞప్తులను స్వీకరించారు. ప్రజల సమస్యలను సావధానంగా వింటూ అప్పటికప్పుడే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తుందని పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నూతన పథకాలు ప్రవేశ పెడుతూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్న ప్రభుత్వం అన్నారు. బిఆర్ఎస్ నాయకుల తాతాకు చప్పులకు భయపడేది లేదని రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న ఏ ఒక్క పేదవాడికి న్యాయం జరగలేదని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు తెలిపారు. తెచ్చుకున్న తెలంగాణఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ఎన్నికల్లో నిరుపేదలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు నిరుపేదల కన్నీళ్లను తుడిచేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిందని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి తెలిపారు. నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంకా మోసం చేస్తున్నారని వారి తాటాకు చప్పుళ్ళకు భయపడేది లేదని కొండా దంపతులు వరంగల్ తూర్పు ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటామని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి తెలిపారు.

# దరఖాస్తులకు పరిమితం కాకుండా రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయాలి

## ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్




**తొలి సమయం వరంగల్ జూన్ 11**

దరఖాస్తులకు పరిమితం కాకుండా రాజీవ్ యువ వికాస్ పథకాన్ని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు హిమాయత్ నగర్ లోని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దరఖాస్తులు తప్ప అమలుకు నోచుకోవడం లేదని వారు విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి రుణాలు అందించడానికై రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా రూ.50వేల నుండి రూ.5 లక్షల వరకు రుణాలను ఇస్తామని 6వేల కోట్ల రూపాయలను కేటాయించిందన్నారు. ఈ పథకానికి రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులు 16 లక్షలా 25వేల మంది వరకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ప్రభుత్వం జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున రాజీవ్ యువ వికాస్ పతకం లబ్ధిదారులకు నిధులను మంజూరు చేస్తామని ప్రచారం చేసి వాయిదా వేసిందన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా కాలయాపన చేయకుండా రాజకీయ ప్రమేయం లేకుండా అర్హులైన లబ్దిదారుల అందరికి రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా నిధులు మంజూరు చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిబిల్ స్కోరు లేకున్నా నిరుద్యోగ యువతకు ఈ పథకాన్ని అమలు చేయాలని, లేనిపక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. సత్య ప్రసాద్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి మధు, శివ కుమార్ , వంశి తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన పోలీస్ కుటుంబానికి భద్రత చెక్‌ను అందజేసిన సిపి



**తొలి సమయం వరంగల్ జూన్ 11**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ కంట్రోల్ రూంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాలతో హాస్పటల్ లో చికిత్స పొందుతూ ఈ ఏడాది జనవరి 28వ తేదీన మరణించిన కానిస్టేబుల్ వెంకటరమణ కుటుంబానికి పోలీస్ భద్రత విభాగం మంజూరు చేసిన 7లక్షల72వేల637రూపాయల చెక్కును వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా చెక్కును మరణించిన కానిస్టేబుల్ భార్య వాణి అందజేశారు. ప్రస్తుతం మరణించిన కానిస్టేబుల్ కుటుంబ స్థితిగతులపై పోలీస్ కమిషనర్ ఆరా తీశారు. ఈ కార్యక్రమం అదనపు డీసీపీ రవి, సూపరింటెండెంట్ రామాదేవి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించిన కేసీఆర్

## పల్లా ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి ఆరా తీసిన కేసీఆర్

**తొలి సమయం వరంగల్ జూన్ 11**



బీఆర్కే భవన్ లో కాళేశ్వరం కమిషన్ విచారణ అనంతరం నేరుగా సోమాజిగూడ యశోదా ఆసుపత్రికి వెళ్లిన కేసీఆర్. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కీ గాయాలు బిఆర్ఎస్ పార్టీ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,కీ అస్వస్థతకు గురయ్యాడు మాజీ సీఎం కెసిఆర్, ఎర్రవల్లి ఫామ్ హౌస్ లోని బాత్రూంలో కాలు జారిపోయి కింద పడిపోవడంతో రాజేశ్వర్ రెడ్డి, కాలు విరిగినట్టు తెలు స్తుంది, దీంతో అంబులెన్స్ లో ఆయనను హైదరాబా దుకు తరలించినట్లు సమాచారం. మాజీ సీఎం కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ ముందుకు ఈరోజు హాజరు కానున్న సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి, కెసిఆర్ కు సంబంధించిన ఫాంహౌస్‌కు వెళ్లారు. కేసీఆర్ ఫాంహౌస్ బాత్రూంలో బుధవారం ఉదయం ఆయన కాలు జారిపడ్డారు. దీంతో పల్లా రాజేశ్వర్‌రెడ్డికి తీవ్ర గాయాలు అయ్యాయి. పల్లా కాలు విరిగినట్లు తెలుస్తుంది ఆయన్ని యశోద హాస్పిటల్‌కు తరలించారు. ఈరోజు కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ ముందుకు హాజరుకానున్న సందర్భంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి రాత్రి నుంచి ఆయన ఫాంహౌస్‌లో ఉన్నారు.

## కమిషన్ ఎదుట విచారణకు హాజరవుతున్న తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్



తొలి సమయం వరంగల్ జూన్ 11

తెలంగాణ తొలి ఉద్యమకారుడు ముఖ్యమంత్రివర్యులు బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకి సంఘీభావంగా బూర్ల రామకృష్ణ భవన్ ముందు వరంగల్ తూర్పు నియోజకవర్గ , బీఆర్ఎస్ పార్టీ నుండి 24 డివిజనల నుండి 24 వాహనాలలో 200 మంది ముఖ్య కార్యకర్తలతో కలిసి మరియు మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు మాజీ కార్పొరేషన్ చైర్మన్లు తో కలిసి నిరసన తెలిపిన గ్రేటర్ వరంగల్ తొలి మేయర్, మరియు వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్.

## సమాచార హక్కు రక్షణ చట్టం 2005 ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అమీర్ ఖాన్ ఆధ్వర్యంలో నూతన ఆర్టీఐ కమిషనర్లను కలిసిన ఉమ్మడి వరంగల్ జిల్లా సొసైటీ సభ్యులు

తొలి సమయం వరంగల్ జూన్ 11



పెండింగ్ లో ఉన్న ఆర్టీఐ కేసులను త్వరగా పరిష్కరించాలి - రాష్ట్ర ఆర్గనైజర్ అడ్వకేట్ చెట్టబోయిన విద్యాసాగర్.వరంగల్ జిల్లాలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమాలకు హాజరుకావాలని కోరిన-ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ మహమ్మద్ అమీర్ ఖాన్.

## వరంగల్ నగర పరిధిలో పలు అభివృద్ధి పనులు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు



తొలి సమయం వరంగల్ జూన్ 11

వరంగల్ నగర పరిధి లోని 23 వ డివిజన్ పరిధి లో బల్దియా సాధారణ నిధులు రూ.45 లక్షల అంచనా వ్యయం తో ఫకీర్ వాడలో చేపట్టనున్న సి సి రోడ్డు %డ% డ్రైన్ నిర్మాణ పనులకు, 13 వ డివిజన్ లోని వీవర్స్ కాలనీ లో బల్దియా ప్రత్యేక నిధులు (ఎస్ డి ఎఫ్) రూ.10 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న కమ్యూనిటీ హాల్ బ్యాలెన్స్ పనులు, ఏం ఎస్ నగర్ లో బల్దియా ప్రత్యేక నిధులు (ఎస్ డి ఎఫ్) రూ.7 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న సీ బాట్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు, దేశాయి పేట లోని పాత పోచమ్మ ఆలయం వద్ద బల్దియా సాధారణ నిధులు రూ.18 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న సి సి రోడ్ %డ% డ్రైనేజీ నిర్మాణ పనులకు మాజీ శాసన మండలి సభ్యులు కొండా మురళీధర్ రావు తో కలిసి శంకుస్థాపనలు నిర్వహించిన నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సురేష్ జోషి ఆడెపు స్వప్న బస్వరాజు కుమారస్వామి వస్కుల బాబు తదితరులు పాల్గొన్నారు.

## కంకణాల కబ్జాలు ప్రభుత్వ ఖాళీ స్థలాలు అతి గోరం పట్టపగలు మున్సిపల్ స్థలం కబ్జా

తొలి సమయం వరంగల్ జూన్ 11



కాశీబుగ్గ, ఎల్బీనగర్ భారత్ గ్యాస్ కేంద్రం దగ్గర, సర్వే నంబర్ 199, 7 లలో ఉన్న మున్సిపల్ స్థలం (అసైన్డ్) కబ్జా చేసి చుట్టు ప్రహరీ నిర్మాణం చేపట్టిన కబ్జాదారులు.ఎలాంటి అనుమతులు లేకుండా మున్సిపల్ జాగాలో చుట్టూ గోడ కడుతున్న తీరు.కిరాయి మనుష్యులను, రౌడీలను పెట్టి ప్రహరీ నిర్మాణం మొదలు. జాగ విలువ సుమారు 4కోట్ల పైనే ఉంటుంది అని సమాచారం.కోట్ల రూపాయల విలువ చేసే 1800గజాల మున్సిపల్ జాగా దర్జాగా కబ్జాకు ప్రయత్నం.కబ్జా వెనుక అధికార పార్టీ నాయకుల "హస్తం" ఉన్నట్లు వినికిడి.ల్యాండ్ కబ్జా చేస్తున్న వారిలో పేరొందిన ఓ సబ్ రిజిస్ట్రార్, హెూటల్ యజమాని, మరో ఇద్దరు కార్పొరేటర్ల ప్రమేయం. తెరవెనుక "కంకణాల" చక్రం పోలీసులు, మున్సిపల్ అధికారులకు సమాచారం ఇచ్చిన స్థానికులు అయిన స్పందన రాలేదు అంటున్న పేద ప్రజలుఇదే అసైన్డ్ భూములలో పేద ప్రజలకు గతంలో పట్టాలు ఇచ్చిన అప్పటి ఎమ్మెల్యే దోనెపూడి రమేష్ బాబు పట్టాలు చేత పట్టుకొని లబోదిబో అంటున్న పేద ప్రజలు.వరంగల్ తూర్పు పరిధిలో మున్సిపల్ స్థలాన్ని పట్టపగలే కబ్జా చేస్తున్న అడిగే నాధుడే లేడా అని ప్రశ్నిస్తున్న ప్రజలు.

### ఆయిల్ పామ్ కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలసి

## నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బుధవారం ప్రారంభించారు



తొలి సమయం వరంగల్ జూన్ 11

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూనర్సంపేట డివిజన్ పరిధిలో ఆయిల్ ఫాం సాగు చేసిన రైతుల కాపుదశకు వచ్చిన వాటి నుండి సేకరించిన గెలలను రైతులు విక్రయించడం కొరకు ఆయిల్పాం కంపెనీ తరఫున కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట డివిజన్లో ప్రారంభించు కోవడం జరిగిందని, ఇప్పటివరకు సాగు చేసినటువంటి ఆయిల్ ఫామ్ యొక్క సాగు 6000 ఎకరాల వరకు ఉందని, ఇంకా రైతులు ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలని కోరారు. మార్కెట్ సమస్య, దళారుల సమస్య, కోతుల సమస్య, ధరల సమస్య లేనటువంటి పంట ఆయిల్ పామ్ దీనికి రాష్ట్ర ప్రభుత్వం రాయితీలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పెద్ద రైతులు ఎత్తున సాగు చేయాలని కోరారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రతి ఏడాది స్థిరమైన ఆదాయం వచ్చే విధంగా రైతులు ప్రత్నామయ పంటలపై దృష్టి సారించాలన్నారు. ఆయిల్ ఫామ్ పండించి తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందిన రైతులను ఆదర్శంగా తీసుకొని రైతులు ముందుకు వచ్చి ఆయిల్ ఫామ్ సాగు చేయాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ రామ్ చరణ్, ఆయిల్ ఇండస్ట్రీస్ జిఎం నారాయణ, డిహెచ్ఎస్ వో జి అనసూయ, ఉద్యాన అధికారులు జ్యోతి తిరుపతి రాకేష్ మరియు రైతులు పాల్గొన్నారు. అనంతరం గెలలు కొనుగోలు చేసిన తర్వాత రైతుకు చెక్కు రూపంలో ప్రభుత్వ నిర్ణయించిన ధర ప్రకారం డబ్బులు చెల్లించడం జరిగింది.

# కమిషన్ పేరిట కక్ష సాధింపు చర్యలు

**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్**

తొలి సమయం వరంగల్ జూన్ 11

నీళ్లు నిధులు నియామకాల నినాదంతో తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమాన్ని ప్రారంభించి ఆ గమ్యాన్ని ముద్దాడి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన యోధుడు పోరాట వీరుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా ఏర్పాటు చేసిన కమిషన్ ముందుకి బుధవారం రోజున కేసీఆర్ హైదరాబాద్ లోని బీఆర్కే భవన్ కు హాజరు కాగా అక్కడికి దాస్యం వినయ్ భాస్కర్ పశ్చిమ నియోజకవర్గ శ్రేణులతో కలిసి వెళ్లారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ తాగునీటి, సాగునీటి తండ్లాటను తీర్చిన అపర భగీరధుడు కేసీఆర్ ని అన్నారు. 60 ఏళ్ల సమైక్య పాలనలో తెలంగాణ వ్యాప్తంగా వ్యవసాయానికి కనీసం ఒక్క పంటకు నీళ్లు ఇచ్చిన పాపాన పోలేదని, కేసీఆర్ రెండున్నర ఏళ్లలో తాగునీటి సాగునీటి అవసరాల కోసం ప్రాజెక్టుల పునరుద్ధరణ, రీ డిజైన్ లతో గోదావరి, కృష్ణ నది జలాలను ఒడిసిపట్టి తెలంగాణ మాగాణాలకు తరలించారని కొనియాడారు. తెలంగాణకు సాగు, తాగు నీరు విషయంలో తీరని అన్యాయం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లు ఇచ్చిన కేసీఆర్ పై నిందలు మోపడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కుట్రలతోనే కేసీఆర్ ని ఇబ్బంది పెట్టాలని, తెలంగాణను మళ్లీ ఎడారిగా చేయాలని చూస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ దర్శనీకత, కార్య దక్షతతోనే సాగునీటి ప్రాజెక్టులు పూర్తై, తెలంగాణ కోటి ఎకరాల మాగణం సాకారం అయింది, మూడు కోట్ల టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి తో దేశంలోనే తెలంగాణ అగ్ర భాగాన నిలిచింది. తెలంగాణలో నీలి విప్లవం, హరిత విప్లవం సృష్టించిన సృష్టికర్త కేసీఆర్ అని కొనియాడారు. కాంగ్రెస్ కమిషన్లు కేసీఆర్ ను తప్పుగా చిత్రీకరించే ప్రయత్నం చేసినా ప్రజల హృదయాల్లో ఆయన సాగునీటి తాగునీటి అవసరాల కోసం చేసిన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు.



# ప్రజా ప్రభుత్వంలోనే ప్రజల సమస్యలు పరిష్కారం

**గాంధీ భవన్ లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ**

**తమపై ఉన్న నమ్మకం వల్లే ఈ కార్యక్రమానికి విశేష స్పందన అంటూ ఉద్ఘాటన**



తొలి సమయం వరంగల్ జూన్ 11

ప్రజా ప్రభుత్వంలోనే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ హాజరయ్యారు. సామాన్య ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున కార్యక్రమానికి హాజరై మంత్రి సురేఖకి పలు సమస్యలపై దరఖాస్తులు, ఫిర్యాదులు అందజేశారు. దాదాపు 110 సమస్యలు మంత్రి దృష్టికి వచ్చాయి. వాటిని ఆమె అక్కడికక్కడే పరిష్కరించారు. అనంతరం ఆమె మీడియా మాట్లాడుతూ తమపై, తమ ప్రభుత్వంపై ఉన్న నమ్మకం వల్లే... ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని మంత్రి సురేఖ ఉద్ఘాటించారు. ప్రధానంగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఫించన్లు,రాజీవ్ యువ వికాసం, రెవెన్యూ, తదితర సమస్యలపై ప్రజలు దరఖాస్తులు వచ్చినట్టు చెప్పారు.దరఖాస్తులకు స్వీకరించినప్పుడు మంత్రి సురేఖ ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరంగల్, సిద్దిపేట, సంగారెడ్డి, హైదరాబాద్ అధికారులతో పాటు ఇతర పోలీసు అధికారులకు వెంటనే ఫోన్ చేసి వాటిని పరిష్కరించాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. మొత్తం 110 దరఖాస్తులను మంత్రి ప్రజల నుంచి స్వీకరించగా, అందులో దాదాపు అన్ని సమస్యలు మంత్రి పరిష్కరించారు. ప్రజా ప్రభుత్వం ప్రజల కోసమే ఉన్నదని మంత్రి సురేఖ వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షల మేరకు నడుచుకుం టుందన్నారు. రాష్ట్ర ప్రజలిచ్చిన ఈ అవకాశాన్ని తాము సద్వినియోగం చేసుకుంటున్నామని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ అందరి సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు పోతున్నారని తాము గత పాలకుల్లా నిరంకుశంతో ఉండబోమని చెప్పారు. తమ ప్రభుత్వం ప్రజాస్వామ్యయుతంగా వ్యవరిస్తుందని, మహాత్మా జ్యోతిబాపూలే భవన్ తో పాటు జిల్లాల్లో ప్రజా వాణి ద్వారా ప్రజల వినతిపత్రాలను స్వీకరించి వారి సమస్యలను ,పరిష్కరిస్తున్నామన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించిట్టు చెప్పారు.

## ప్రియురాలితో జల్సాలకు అలవాటుపడి సొంతింట్లోనే చోరీకి పాల్పడ్డ యువకుడు

తొలి సమయం వరంగల్ జూన్ 11

వరంగల్ జిల్లా మిల్స్ కాలనీ పోలీస్టేషన్ పరిధిలో ఖిలా వరంగల్ పడమరకోటకు చెందిన ఆర్ఎంపీ గుర్రపు రామకృష్ణ ఈ నెల 8న ఇంటికి తాళం వేసి హైదరాబాద్లో ఓ శుభకార్యానికి వెళ్లారు.అదేరోజు అర్ధరాత్రి తిరిగి వచ్చేసరికి తాళం పగులగొట్టి బీరువాలోని 16 తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయని పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు.కేసు విచారణ చేస్తున్న పోలీసులు మంగళవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా వారిని చూసి పారిపోతున్న గుర్రపు జయంత్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా నేరం అంగీకరించడంతోగుర్రపు రామకృష్ణ కుమారుడిగా గుర్తించిన పోలీసులు.బాధితుడు రామకృష్ణ కుమారుడు జయంత్ నగరంలోని చైతన్య డిగ్రీ కళాశాలలో బీబీఏ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. అదే కళాశాలలో చదువుతున్న ప్రేయసితో కలిసి జల్సా చేసేందుకు చోరీకి పాల్పడినట్లు తెలిపిన పోలీసులు.గతంలో ఇక్కడ చదువుకుంటూనే హైదరాబాద్‌లో ఫుడ్ కోర్టు నిర్వహించి నష్టపోవడమే కాకుండా స్నేహితుల వద్ద అప్పులు చేశాడు. దింతో చేసిన అప్పులు తీర్చేందుకు, ప్రేయసితో గడిపేందుకు ఖర్చుల కోసం కుటుంబ సభ్యులులేని సమయంలో బంగారు ఆభరణాలు అపహరించినట్టు తెలిపిన పోలీసులు కొంత బంగారం కరిగించి అమ్ముదామని వెళ్తుండగా పోలీసులకు పట్టుబడ్డ నిందితుడు.



TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101

# సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే నాయిని

**3500 పేదలకు ఇందిరమ్మ ఇండ్ల కలను సాకారం చేస్తాం**

**ప్రజల నమ్మకానికి న్యాయం చేయగలిగే నాయకత్వమే మా పాలన యొక్క పునాది.**



**తొలి సమయం వరంగల్ జూన్ 11**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం, జూన్ 11,బుధ వారం :ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న పథకాల్లో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో భారీ స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు, అమలవుతున్నాయని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం రోజున నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి తో కలసి 11 వ డివిజన్ రంగంపేటలో ఫాతిమున్నిసా మరియు 29 వ డివిజన రామన్నపేట లో టూంగుటూరి శ్రీదేవికి మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఈ రోజు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరుసగా జరుగుతున్న శంకుస్థాపనలతో ప్రజల్లో విశ్వాసం బలపడుతోందని, ప్రతి ఒక్కరికి అభివృద్ధి ఫలాలు అందేలా పనిచేస్తున్నామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్లతో పేదలకు చిరకాల స్వప్నం నెరవేర్చడం నా బాధ్యత అని పేర్కొన్నారు. ఇది ఓటువేసిన ప్రజలకు రుణం తీర్చుకునే తరుణమని వారి ఆశల్ని వమ్ము చేయం చేయకుండా 3500 మంది పేదలకు ఇండ్లు అందించాల్సిన బాధ్యత నా భుజాలపై ఉందని అన్నారు. వచ్చే 5 ఏళ్లలో ప్రతి అర్హుడికి ఇల్లు ఇవ్వాలన్నది నా ముఖ్య సంకల్పం అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. వరంగల్ పశ్చిమలో గత పదేళ్లుగా జరగని అభివృద్ధి పనులను మేం వేగంగా పూర్తిచేస్తున్నామని రోడ్లు, సైడ్ డ్రైనేజీలు,మౌలిక వసతులు వంటి ప్రాధమిక అవసరాలపై ప్రత్యేక దృష్టితో ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామనీ అన్నారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారాలు చూపేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది అని ఎమ్మెల్యే వివరించారు అనంతరం పోతన నగర్ ప్రాంతంలో వరద నీటి నిల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం రూ.75 లక్షలతో బాక్స్ కల్వర్ట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ప్రతి మౌలిక సమస్యకు సమాధానంగా ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తోంది. ప్రజల జీవన ప్రమాణం మెరుగుపరచడమే మా లక్ష్యం అని ఎమ్మెల్యే తెలిపారు. నాపై చూపిన విశ్వాసాన్ని వ్యర్థం చేయబోనని, ప్రతి ఓటును అభివృద్ధి పనిగా మలచే కృషి చేస్తున్నాం. ప్రజల ఆశయాలు నెరవేర్చేవరకు విశ్రమించంఅని ఎమ్మెల్యే నాయిని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు. మరియు అధికారులు పాల్గొన్నారు.

# కర్రె నరేష్ ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**బచ్చన్నపేట జూన్ 11 తొలి సమయం న్యూస్**

బచ్చన్నపేట టౌన్ ప్రధాన కార్యదర్శి కర్రె నరేష్ అనారోగ్యంతో బాధపడుతు ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జ్ అయ్యి ఇంటికి చేరుకోవడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి నరేష్ ను ఇంటికి వెళ్లి పరామర్శించి అధైర్య పడవద్దు ధైర్యం గా ఉండాలని కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు ఆయన వెంట నాయకులు జిల్లా సందీప్, దాచేపల్లి నర్సింగ్ రావు ఉపేందర్ రెడ్డి, నీల రమేష్,నల్ల మహేందర్, బందారం క్రాంతి,వెంకటయ్య, మ్యాకల రమేష్,అఖిల్ మాల, ఉన్నారు...

# భూభారతి సదస్సును ఉపయోగించుకోండి

**న్యాయవాది వాసం ఆనంద్ కుమార్ - భూ భారతి సదస్సు పై ముందస్తు అవగాహన సదస్సు**

**తొలిసమయం కొత్తగూడ జూన్ 11**

భూభారతి సదస్సును ఉపయోగించుకోండి అనిన్యాయవాది వాసం ఆనంద్ కుమార్ అన్నారు బుధువారం కొత్తగూడ మండలంలోని గోపాలాపురం గ్రామం లో పూనేం సందీప్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశం లో భూ సమస్యలు భూభారతి చట్టం అమలు తీరు అనే అంశంపై వాసం ఆనంద్ కుమార్ న్యాయవాది హాజరై మాట్లాడుతూ గోపాలాపురం గ్రామానికి ఈ నెల 13 తారికు రెవెన్యూ అధికారులు భూ భారతి సదస్సు కోసం వస్తున్నారని ఈ గ్రామంలో అనేక భూ సమస్యలు కుప్పలు తెప్పలుగా పడి ఉన్నాయని, ఈ భూములు సాగు చేసుకుంటున్నారే తప్ప భూమి రికార్డులలో తమ పేర్లు నమోదు కాకపోవడం, పట్టా భూములు కాస్త అటవీ భూములుగా నమోదు కావడం తో ఆనాదిగా ప్రభుత్వం నుంచి వచ్చే రైతు భరోసా, రైతు బీమా, కిసాన్ యోజన ఇలాంటి లబ్ది ఈ రైతులకు చేరటం లేదన్నారు. ధరణి స్థానంలో భూభారతి 2025 చట్టాన్ని తీసుకువచ్చకా భూ సమస్యలన్నింటికీ పరిష్కారం వైపుగా రెవెన్యూ యంత్రాంగం ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయిలో గ్రామాలు,గూడాలలోకి వస్తున్నారు కనుక ఈ సదస్సులలో పాల్గొని ధరఖాస్తులు రెవెన్యూ అధికారులకు ఇచ్చి భూ రికార్డులు సరి చేసుకోవాలన్నారు. గత ప్రభుత్వం పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజన రైతులకు అటవీ హక్కు పత్రాలు ఇవ్వటం జరిగింది ఈ వివరాలు అన్ని భూభారతి పోర్టల్ లో నమోదు చేసి హక్కు పత్రాలు కలిగిన గిరిజన రైతులందరికీ రైతు భరోసా ప్రభుత్వాలబ్ది చేకూరేలా రెవెన్యూ యంత్రాంగం



కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ దొర పూనేం రామస్వామి, పటేల్ తుర్స భద్రయ్య,గ్రామస్థులు చింత పాపయ్య, పూనేం లక్ష్మి నర్సు, తుర్స సుధాకర్, కోటే%శీ% సాంబయ్య,సురేష్, ప్రసాద్, సమ్మక్క, సౌజన్య తదితరులు.

# రైతులు పంట మార్పిడి పద్ధతి ద్వారా అధిక దిగులు పొందవచ్చు

**వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త డా.బి.సతీష్ చంద్ర**



**తొలిసమయం గీసుగొండ జూన్ 11**

రైతులు పంట మార్పిడి పద్ధతుల ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చునని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త డాక్టర్ బి సతీష్ చంద్ర అన్నారు. బుధువారం మండలంలోని ఇరుకుర్తి హవేలీ రైతు వేదికలో వ్యవసాయ అధికారి హరిబాబు ఆధ్వర్యంలోనిర్వహించిన రైతు ముంగిట శాస్త్రవేత్తలు కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలు డాక్టర్ సతీష్ చంద్ర,డాక్టర్ పద్మజ ముఖ్య అతిధిగా పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరిలో మేలైన వంగడాలు,సాగులో ఆధునిక పద్ధతులు,నీటి యాజమాన్యం పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా పంట మార్పిడి పద్ధతుల వల్ల అధిక దిగుబడులు పొందడమే కాక భూమి సారవంతంగా అవుతుందని తెలిపారు. వాన కాలంలో మొక్కజొన్న,పత్తి పంట సాగులో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులను వారు రైతులకు వివరించారు. చీడపీడల నివారణకు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి,జీవ సంబంధిత శిలీంద్ర నాశనులతో విత్తన శుద్ధి చేసుకోవాలని,పశువుల ఎరువులు వాడడం ద్వారా భూమి ద్వారా సంక్రమించే తెగుళ్లను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి హరిబాబు,ఏఈవోలు రైతాంగం పాల్గొన్నారు.

# కూతురిని ప్రభుత్వ బడి ఎంపీపీస్ ముత్తారపుకట్ట పాఠశాలలో చేర్పించిన ప్రభుత్వ ఉపాధ్యాయ దంపతులు



**తొలిసమయం, ఇల్లందు.జూన్. 11.**

గుండాల మండలంలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పని చేస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం మశివాగు గ్రామానికి చెందిన ఊకె కృష్ణ రామేశ్వరి దంపతులు వారి కుమార్తె ఊకె నమశ్వితని ఈ రోజు ఎంపీపీస్ ముత్తారపుకట్ట ప్రభుత్వ పాఠశాలలో 2వ తరగతిలో ఈ రోజు చేర్పించారు. గత సంవత్సరం వరకు ఖమ్మంలోని కార్పొరేట్ పాఠశాలలో చదివించిన నమశ్వితని ఊకె కృష్ణ ఈ సంవత్సరం ఎంపీపీస్ ముత్తారపుకట్ట పాఠశాలలో చేర్పించారు. ఎంపీపీస్ ముత్తారపుకట్ట పాఠశాలలో ఉపాధ్యాయులుకబ్బాకుల రవి, అరె%శీ% రవికుమార్ ల పని విధానం అంకితభావం క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యాబోధనని గమనించి తాము ఈ పాఠశాలలో చేర్పించామని ఊకె కృష్ణ అన్నారు. అదేవిధంగాప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజల్లో నమ్మకం విశ్వాసం కలిగించాలనే ఉద్దేశంతో తమకు కార్పొరేట్ పాఠశాలలో చదివించే ఆర్థిక స్తోమత ఉండి కూడా తమ కూతురిని ప్రభుత్వ పాఠశాలైన ఎంపీపీస్ ముత్తారపుకట్ట పాఠశాలలో చేర్పించామని ఊకె కృష్ణ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉంటారనివారి బోధన ద్వారా అన్ని వర్గాల ప్రజలకు గుణాత్మక విద్య అందుతుందని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగయ్యాయని అందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ముత్తారపుకట్ట మాజీ సర్పంచ్ మంకిడి కృష్ణ గారు కోరారు. ఈ నిర్ణయం పట్ల ముత్తారపుకట్ట మాజీ సర్పంచ్ మంకిడి కృష్ణ, మసివాగు ముత్తారపుకట్ట గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు కబ్బాకుల రవి, అరె%శీ% రవికుమార్, అంగన్వాడి ఉపాధ్యాయురాలు ఈసం అంజమ్మ గార్లు లిఊకె కృష్ణ రామేశ్వరీ ని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

# అమ్మ మాట -అంగన్వాడీ బాట



**తొలిసమయం, ఇల్లందు.జూన్, 11.**

ఇల్లందులోని ఆర్ అండ్ ఆర్ కాలనీ 13వ వార్డు, హనుమాన్ బస్తి ఒకటి రెండు,మూడు, అంగన్వాడీ కేంద్రాలలో అమ్మ మాట- అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, పిల్లలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు. సూపర్వైజర్ రోహిణి, టీచర్లు నాగమణి, విజయ కుమారి, మల్లికాంబ, సుజాత. ఆయాలు షాహిన్, సుభద్ర మొదలగువారు పాల్గొనడం జరిగింది. సూపర్వైజర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల మీద ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, అంగన్వాడి కేంద్రం నిర్వహణ అవగాహన కల్పించాలని నిర్ణయించిందని, అంగన్వాడి విద్యార్థులకు సముతుల్యమైన పౌష్టిక ఆహారం అందించాలని. గర్భిణీ స్త్రీలకు ఐఎఎస్ఎ టాబ్లెట్లు అందించాలని, ఆడ,- మగ అని తేడాలను విస్మరించాలని, అమ్మాయిల సంఖ్య తగ్గుతుందని, అమ్మాయిల కోసం కేంద్ర ప్రభుత్వం బేటి బచావో - బేటి పడావో, సుకన్య సమృద్ధి పథకాలగురించి వివరించారు. గర్భిణీ స్త్రీలకు తల్లిపాల ఆవశ్యంత గురించి వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి కేంద్రాలలో పిల్లల సంరక్షణ గురించి జూన్ నెల నుండి సెప్టెంబర్ నెల వరకు అంగడివాడి కేంద్రాలలో ఈ కార్యక్రమం జరుపబడుతుందని తెలిపారు. ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీ కి ఇందిరా ప్రియదర్శిని అనే పిల్లల సంరక్షణ కోసం బుక్కు ఇవ్వబడుతుందని తెలిపారు.

# పెంచిన బస్ పాస్ చార్జీలను తగ్గించాలని ధర్నా

**-సిపిఎం**




**తొలిసమయం, ఇల్లందు.జూన్, 11.**

రాష్ట్ర ప్రభుత్వం బస్ పాస్ చార్జిలను 20 శాతానికి పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో ఇల్లందు బస్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా ఉద్దేశించి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులపై చిన్న ఉద్యోగస్తులపై భారలు మోపడానికి చూస్తుందని ఈ చర్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకునే పేద, మధ్య తరగతి విద్యార్థులకు పాఠశాల కళాశాల ఫీజులే భారంగా మారిన ఈ తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం బస్సు పాసుల చార్జీలను కూడా పెంచడం బాధాకరమని అన్నారు. విద్యార్థులకు ఉచిత బస్సులు పెట్టి విద్యనందించాల్సిన ప్రభుత్వం ఈ విధమైన చర్యల వలన విద్యార్థుల చదువులకు ఇబ్బందిగా మారుతుందని తక్షణమే ఈ చార్జీలను తగ్గించాలని లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు తాళ్లూరి కృష్ణ మన్నె మోహన్ రావు, తాళ్లూరి పద్మ, వజ్జా సురేష్, రమ, ప్రయాణికులు పాల్గొన్నారు.

# బొమ్మనపల్లిలో బడిబాట ర్యాలీ

**మొక్కలు నాటిన ఎస్.జి.ఎఫ్ టేకులపల్లి,**



**తొలిసమయం, ఇల్లందు.జూన్, 11.**

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని, ప్రభుత్వం ఇచ్చిన బడిబాట పిలుపులో భాగంగా ఈరోజు టేకులపల్లి మండలం బొమ్మనపల్లిలో బడిబాట ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇండియన్ స్కాట్ అండ్ గైడ్ ఫెలోషిప్ (ఎస్ .జి .ఎఫ్) ,ఉమెన్స్ గిల్డ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హై స్కూల్ బొమ్మనపల్లి, ప్రాథమిక పాఠశాల బొమ్మనపల్లి సంయుక్త భాగస్వామ్యం తో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్(ఏఏపిసి)పొగాకు లక్ష్మి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం మంగీలాల్, హెచ్.ఎం . జర్పుల పద్మ, ఇండియన్ స్కాట్ అండ్ గైడ్ ఫెలోషిప్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు లోగాని శ్రీనివాస్, మహమ్మద్ ఖాసిం, ఉమెన్స్ గిల్డ్ కో ఆర్డినేటర్స్ ఎం .జ్యోతిరాణి, నీరజా షారోన్, ,సరోజ, పార్వతి, గ్రామ పెద్దలు బుర్రధర్మయ్య గౌడ్ , కోటయ్య ,వల్లాల కృష్ణ, రామారావు, వెంకన్న, గుండ్ల నరసయ్య బ్రదర్స్, బీఎస్ఎన్ఎల్ లాలూ, సీ ఆర్పీ అబ్బయ్య, టీచర్ రమేష్,విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటిన ఎస్.జి.ఎఫ్ఈ సందర్భంగా బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.

# మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే
# ఆదివాసీ ప్రజలను అభివృద్ధి పథంలో నడిపించడంలో జిల్లా పోలీసుల ముందంజ

**జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు కనీస సౌకర్యాలను అందించటమే మా లక్ష్యం : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**



**తొలిసమయం, ఇల్లందు.జూన్, 11.** జిల్లాలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారికి కనీస సౌకర్యాలను అందజేయటమే ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు. ఈరోజు చర్ల మండలంలోని మావోయిస్టు ప్రభావిత సరిహద్దు గ్రామాలైన 20 గ్రామాలకు మినీ రైస్ మిల్లులను అందజేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పాల్గొన్నారు. రాళ్లపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎస్పీ గారితో పాటు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్,భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ లు కూడా పాల్గొన్నారు. సుమారుగా 50 లక్షల రూపాయల వ్యయంతో 20 గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మినీ రైస్ మిల్లులను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. మినీ రైస్ మిల్లు కొరకు ఏర్పాటు చేసిన షెడ్డుతో కలిపి ఒక్కో యూనిట్ విలువ 2,50,000/- రూపాయల ఖర్చుతో 20 గ్రామాలలో 20 యూనిట్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. రాళ్లపురం గ్రామంలో చర్ల పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఎస్పీ గారు మాట్లాడుతూ నిషేధిత మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు విద్య,వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలతో పాటు మౌళిక సదుపాయాలను కూడా అందించటమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ కృషి చేస్తుందని అన్నారు. తమ తమ గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్న పోలీసు వారి దృష్టికి తీసుకురావాలని,అట్టి సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి కృషి చేస్తామని తెలిపారు. ఏజెన్సీ గ్రామాలలోని యువత అన్ని రంగాల్లో ముందుండాలని తెలిపారు. రాళ్లపురం గ్రామం నుండి జాతీయ స్థాయిలో సెయిలింగ్ క్రీడలో పాల్గొన్న ఆడమయ్యను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. అనంతరం అడమయ్యను ఎస్పీ గ్రామస్తుల సమక్షంలో ఘనంగా సన్మానించారు .నిషేధిత మావోయిస్టు పార్టీ నాయకులు తమ ఉనికిని చాటుకోవడానికే చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని,అలాంటి అసాంఘిక శక్తులకు ఎవరూ సహకరించకూడదని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం తరపున పోలీసు శాఖ ఆదివాసి ప్రజలకు అందిస్తున్న అభివృద్ధిని,లొంగిపోయిన మావోయిస్టులకు కల్పిస్తున్న పునరావాస సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని మావోయిస్టు పార్టీలో పనిచేసే సభ్యులు జనజీవన స్రవంతిలో కలవాలని కోరారు. రాళ్లపురం గ్రామం నుండి నిషేధిత మావోయిస్టు పార్టీలో పని చేస్తున్న పొడియం లక్ష్మి కుటుంబాన్ని సందర్శించి,ఆమె కుటుంబ సభ్యులకు దుస్తులను అందజేశారు. ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన మినీ రైస్ మిల్లును ప్రారంభించి,అట్టి మిషన్ పని చేసే విధానాన్ని ఎస్పీ పరిశీలించారు. ఈ సమావేశంలో పాల్గొన్న గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు .అనంతరం చర్ల మండల పరిధిలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చర్ల సీఐ రాజు వర్మ,ఎస్సై ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఎస్సైలు నర్సిరెడ్డి,కేశవ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# తల్లి దండ్రులు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలి

**ఉచిత విద్యా, పుస్తకాలు, మధ్యాహ్నం భోజనన్ని ఉపయోగించుకొని మంచి ఫలితాలు సాదించాలి**

**ఎమ్మార్వో కాటం చంద్రశేఖర్ రావు - ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయి విద్య**

**హెచ్ ఏం సంకా భద్రి నారాయణ**



**తొలి సమయం, మహబూబాబాద్ జూన్ 11:**
బడిబాట ఆరవ రోజు కార్యక్రమంలో మండలంలోని మాధవాపురం ఉన్నత పాఠశాలను స్థానిక ఎమ్మార్వో కాటం చంద్ర రాజేశ్వరరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,"విద్యార్థుల తల్లి దండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఉచిత విద్య, ఉచిత పుస్తకాలు, ఉచిత మధ్యాహ్న భోజనం ఇంకా ఇలాంటి ఎన్నో పథకాలను సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు" . అనంతరం ఎమ్మార్వో గ్రామంలో పర్యటించి తల్లిదండ్రులతో తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. తరువాత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సంకా బద్రి నారాయణ మాట్లాడుతూ, " ఎస్ ఎస్సి ఫలితాల్లో మహబూబాబాద్ జిల్లా రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిందని మాధవాపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారని చాలా మంది విద్యార్థులకు500 లకు పైగా మార్కులు వచ్చాయని , కావున తల్లిదండ్రులు బాగా ఆలోచించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు స్నేహలత, నాగయ్య, రమాదేవి, పరమాత్మ చారి, బాబురెడ్డి, సుజాత, సౌభాగ్య, హైమావతి, మమత తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలి

**కోనరావుపేట:జూన్.11**పంచాయతీ కార్యదర్శుల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోమారావుపేట మండల కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు అనిల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గ్రామపంచాయతీలకు సంబంధించి పెండింగ్లో ఉన్న చెక్కులను క్లియర్ చేయాలన్నారు. నిధులు లేక చెక్కులు జనరేట్ చేయని పెండింగ్ బిల్లుల వివరాలను సేకరించి గ్రామ పంచాయతీల వారీగా నిధులను విడుదల చేయాలన్నారు. గ్రామ పంచాయతీల నిర్వహణకు ప్రతినెల నిధులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆన్లైన్ హాజరు విషయంలో కార్యదర్శులపై జారీచేసిన షోకాజ్ మెమో లను లను ఉపసంహరించుకోవాలి. అని అన్నారు

## ఎమ్మార్పీఎస్ గద్దె నిర్మాణానికి భూమి పూజ

**కొనరావుపేట: జూన్.11** మండలంలోని వెంకటరావుపేట గ్రామంలో కుమ్మరి రవి మాదిగ మండల ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ గద్దె నిర్మాణానికి భూమి పూజ చేశారు ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి పుట్ట రవి మాదిగ మాట్లాడుతూ జూలై 7న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని అన్నారు జిల్లాలోని ప్రతి గ్రామాలలో కమిటీల నిర్మాణం చేపట్టాలని తెలిపారు అలాగే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తన జీవితాన్ని మాదిగ సమాజం కొరకు అంకితం చేశాడని ప్రతి సంక్షేమ పథకంలో మందకృష్ణ మాదిగ పోరాటం ఉందని అన్నారు మాదిగ జాతి కోసం పోరాడుతూనే సమాజంలో సబండ వర్గాల శ్రేయస్సు కోసం పాటుపడిన వ్యక్తిగా పద్మశ్రీ రావడం ఎంతో సంతోషదాయకమని జాతి కోసం చేసిన పోరాటాన్ని గ్రామాలలో తెలియజేయాల్సిన బాధ్యత మన అందరి పైన ఉన్నదని అన్నారు

# తెలంగాణ ఉద్యమ కుసుమం కుసుమ జగదీశ్

**బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు**

**ఘనంగా ములుగు జిల్లా మాజీ జడ్పి చైర్మన్ కుసుమ జగదీశ్ ద్వితీయ వర్ధంతి**




**తొలిసమయం కొత్తగూడ జూన్ 11**
తెలంగాణ ఉద్యమాల కుసుమం కుసుమ జగదీశ్ అని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మన బోయిన వేణు అన్నారు. బుధవారం మండల కేంద్రం లో ములుగు జిల్లా మాజీ జడ్పి చైర్మన్ కుసుమ జగదీశ్ వర్ధంతి ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణుమాట్లాడుతూ....స్వరాష్ట్ర సాధన కోసం ఉధృతమైన పోరాటాలు చేశారాని. కెసిఆర్ నాయకత్వం లో ప్రజాభివృద్ధి లో భాగమై. నిరంతరం ప్రజా శ్రేయస్సు కోరే నాయకుడిని కోల్పోవడం తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని కొత్తగూడ మండలానికి బీ ఆర్ ఎస్ ములుగు నియోజకవర్గ ఇంచార్జీ గా ఉన్నపుడు పంచాయితీ రాజ్, గిరిజన శాఖ ద్వారా వందల కోట్ల నిధులు మంజూరు చేయించి గిరిజన గ్రామాలకు అతర్గత బీ టీ రోడ్లు బ్రీడ్జ్, ముపై పడకల హాస్పటల్ మంజూరుకు గాను నిర్మాణాలకు జగదీష్ అన్న నే గత ప్రభుత్వంలో నివేదికలు పంపి మంజూరు చేయించారు పేద గిరిజనేరులపక్షపాతిగా ఉండేవాడని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచులు బానోత్ సుగునా కిషన్, అజ్మీరా మంగమ్మ రవి, గుగలోత్ సురేశ్ నాయక్, మండల సీనియర్ నాయకులు, వాసం వెంకన్న,కాసార్ల సాంబయ్య, గుంటుక యకయ్యా, యాకూబ్ పాష, ఆవుల రమేష్, దారం వీరాస్వామి, తేజవత్ మురళి నాయక్,పిడబోయిన వీరస్వామి, బొయిని బాస?ర్,బండి శివ యాదవ్, లేంకలపల్లి శ్రీను యాదవ్, బొల్లు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# బి.సి శక్తిని రాజకీయ శక్తిగా మార్చాలి

**ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్**

**ఆల్ ఇండియా ఒబిసి జాక్ హనుమకొండ జిల్లా కమిటి ఎన్నిక - అధ్యక్షులుగా తాడిశెట్టి క్రాంతికుమార్**



**తొలి సమయం వరంగల్ జూన్ 11:**
తరతరాలుగా ఉత్పత్తి శ్రమలో కీలకపాత్ర పోషిస్తున్న బి.సి సమాజాన్ని రాజకీయ శక్తిగా మార్చడమే ఆల్ ఇండియా ఒబిసి జాక్ లక్ష్యమని ఎఐఒబిసి జాక్ జాతీయ చైర్మన్ సాయిని నరేందర్ అన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రం టి ఎన్ జి ఒ భవన్ లో చాపర్తి కుమార్ గాడ్గే అధ్యక్షతన బుధవారం జరిగిన ఆల్ ఇండియా ఒబిసి జాక్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజ హితం కోసం నిత్యం శ్రమ చేస్తున్న బి.సి సమాజం నేడు బ్రతకలేక బలిదానాలు చేసుకుంటున్నారని, దేశం అభివృద్ధి చెందుతుంటే బి.సి లు మాత్రం ఆగమవుతున్నారని, బి.సి సమాజాన్ని కాపాడుకోవాలంటే బి.సి సమాజాన్ని రాజకీయ శక్తిగా మార్చి చట్టసభల్లో వాటా సాధించాలని పిలుపునిచ్చారు. ప్రతి పోరాటంలో బి.సి లు ముందుండి ఎన్నో త్యాగాలు చేస్తున్నప్పటికీ అధికారం, అభివృద్ధిలో మాత్రం అణచివేయబడుతున్నా రని, బి.సి ల ఆత్మగౌరవమే ఎజెండాగా ఉద్యమించాలని అన్నారు. పాలక వర్గ పార్టీలు అధికారం కోసం ఐక్య సంఘటనలుగా మారుతుంటే బి.సి సంఘాలు మాత్రం 100 సంఘాలుగా విడిపోయి పాలక వర్గాలకు పావులుగా మారారని, విడిపోయిన బి.సి సంఘాలను, కుల సంఘాలను ఐక్యం చేయడమే ఆల్ ఇండియా ఒబిసి జాక్ లక్ష్యమని ఆయన అన్నారు. హనుమకొండ జిల్లా కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన తాడిశెట్టి క్రాంతికుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటం మొదలుకొని తెలంగాణ రాష్ట్ర సాధన వరకు అన్ని పోరాటాల్లో బి.సి లు ఎన్నో త్యాగపూరిత పోరాటాలు చేశారని, త్యాగాలు బి.సి లవి బోగాలు ఆధిపత్య వర్గాలవి అయ్యాయని ఈ స్థితిని మార్చడంలో ఆల్ ఇండియా ఒబిసి జాక్ కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలుకై అన్ని బి.సి సంఘాలను కలుపుకొని పోరాటం చేస్తామని అన్నారు. నాపై నమ్మకంతో నన్ను ఎఐఒబిసి జాక్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకన్నందుకు ఆది నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. తనతో పాటు ఎన్నుకోబడిన జిల్లా కమిటీతో సమన్వయంతో పని చేస్తానని అన్నారు.

**ఎఐఒబిసి హనుమకొండ జిల్లా కమిటి**

హనుమకొండ జిల్లాలోని వివిధ కుల, ప్రజా సంఘాల నాయకుల సమక్షంలో జరిగిన ఎన్నికలో ఆల్ ఇండియా ఒబిసి జాక్ హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా తాడిశెట్టి క్రాంతికుమార్, ప్రధాన కార్యదర్శిగా గొల్లపల్లి వీరాస్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పి వెంకటాచారి, కోశాధికారిగా తాడూరి మోహన్, ఉపాధ్యక్షులుగా వల్లాల జగన్ గౌడ్, తాటికొండ సద్గుణ, రుద్రోజు నవీన్ కుమార్, రాచమల్ల శ్రీనివాస్, మహ్మద్ ఇస్మాయిల్, జాయింట్ సెక్రటరీలుగా సూరం నిరంజన్, జల్లెల కృష్ణమూర్తి, నలబోల రవికుమార్, నారాయణగిరి రాజు, ప్రధాన సలహాదారుగా పులి రజనీకాంత్ ముదిరాజ్, గౌరవ అధ్యక్షులుగా పులి శ్రీనివాస్ గౌడ్, కార్యవర్గ సభ్యులుగా రాజు యాదవ్, మొయినోద్దీన్ లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీకి సమావేశానికి హాజరైన తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామమూర్తి, బి.సి పొలిటికల్ జాక్ నాయకులు మాదం రజనీకుమార్ యాదవ్, ఎఐఒబిసి జాక్ రాష్ట్ర నాయకులు కూనూరు రంజిత్ కుమార్ గౌడ్, బిఎల్ఎఫ్ వరంగల్ జిల్లా నాయకులు ఐతం నగేష్, ధర్మ సమాజ్ పార్టీ నాయకులు కేడల ప్రసాద్, పూలే, అంబేద్కర్ సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు పోతరాజు లక్ష్మీనారాయణ, తెలంగాణ విశ్వకర్మ సంఘం రాష్ట్ర నాయకులు చొల్లేటి కృష్ణమాచారి, విశ్వ బ్రాహ్మణ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ నాయకులు పొడిశెట్టి విష్ణువర్ధన్, భారత్ బచావో నాయకులు దొమ్మాటి ప్రవీణ్ కుమార్, పండుగ వెంకటేశ్వర్లు, తదితరులు అభినందనలు తెలిపారు.

# “జర్నలిజం కాదు పచ్చి బ్రోకరిజం”

## మేతకు అనుకూలంగా కూతలు కూసేది జర్నలిజం కాదు బ్రోకరిజం, బ్రోతలిజం

- జర్నలిస్టు సంఘాలకు ఓ దృక్పథం ఉండాలి
- స్త్రీల పట్ల కనీసం మహోన్నత భావం లేని వాళ్లు జర్నలిస్టులు అంటే! ఇక జర్నలిస్టు వ్యవస్థ మనుగడ ప్రశ్నార్ధకమే అనే ప్రమాదగంటికలు మోగుతున్నాయి
- స్ట్రీట్ గుండాలు,గాంజాబ్యాచ్, డ్రగ్స్ మాఫియా, చైన్ స్నాచర్స్ కు జర్నలిస్టులకు ఎ నలిస్టులకు కనీసం
- తేడా లేకుండా పోలీస్ లు గొర్రెల్లా ఈడ్చుకెళ్లి రిమాండ్ లో వేసేస్తే, దుర్మార్గులకు సానుభూతి గా జర్నలిస్ట్ సంఘాల నిరసన సెగలు నవ్వుదురు గాక నాకేమిటి సిగ్గు అన్నట్లుగా ఉన్నాయి...



వి. అయోధ్య రామయ్య
ఎడిటర్ :
వాస్తవమే గమ్యం!గమనం!!

“జగన్ మీడియానా, చంద్రబాబు మీడియానా మోడీ మీడియానా లేక రాహుల్ మీడియానా ఏదైతేనేమి అందులో పని చేసే జర్నలిస్టులు ఎనలిస్టులకు రాసే రాతలు మాట్లాడే మాటలకు నైతికత, సామాజిక బాధ్యత, ప్రాపంచిక దృక్పథం ఉండాలి, సమాజం లో బ్రతకడానికి మనుషులు విభిన్న వృత్తులను ఎన్నుకుంటారు, అయితే జర్నలిజం వృత్తిలో ఉన్నోళ్లు ఫోర్తు ఎస్టేట్ లో ఉన్నాం అనే కనీసం సోయిని మర్చిపోయి రాజకీయ పార్టీల నాయకుల మనస్సు గెలిచే ప్రయత్నం లో మేతకు అనుకూలంగా కూతలు కూస్తున్నారు. ఏ సంస్థ లో పనిచేసినప్పటికీ స్త్రీల పట్ల కనీసం పూజ్య భావన లేకుండా సాక్షి ఛానల్ డిబేట్ లో ఎనలిస్ట్ కృష్ణం రాజు యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావులు అమరావతి స్త్రీలపట్ల మాట్లాడిన సంభాషణ వారిద్దరికుండే జ్ఞాన పరిణతి కి భిన్నంగా కురుచబుద్ధిని తెలియజేస్తోంది.జర్నలిస్ట్ వ్యవస్థ లో జరిగే పరిణామం ఎక్కడి దాకా ఒచ్చింది అంటే.. సినిమా టాకీస్ దగ్గర బ్లాక్ టికెట్లు అమ్ముకునే వాళ్ళు, చైన్ స్నాచర్స్, పిట్ పాకెట్ ప్లేయర్స్ గాంజా మాఫియా, డ్రగ్స్ మాఫియా. రేపిస్టులు, దారి దోపిడీ గాళ్ళను పోలీస్ లు సహజంగా దొరికితే గల్లాపుచ్చుకొని జనం ముందే, గొర్రెల్లాగా గుంజుకెళ్ళి రిమాండ్ చేస్తారు, అయితే అంత కన్నా హీనంగా పోలీస్ లు జర్నలిస్ట్ కొమ్మినేనిని అరెస్ట్ చేసారు అదేవిదంగా కోర్టు వివరణ లేకుండా రిమాండ్ చేసింది, ఎనలిస్ట్ కాని బూతులిస్ట్ కృష్ణం రాజు పరారీ అయ్యాడు, అయితే జర్నలిస్టు సంఘాలు నవ్వి పోదురు గాక నాకేమిటి అన్న చందంగా కొమ్మినేని శ్రీనివాస్ అరెస్ట్ కండిస్తూ.. నిరసన సెగలు లేపడం అత్యంత జగుప్సతను తెలియజేస్తుంది” ప్రధాన పత్రికలన్నీ ఎదో ఒక రాజకీయ పార్టీకి అనుబంధంగా పనిచేస్తున్నాయి అనే ఆరోపణలు ఉన్నాయి. కాని అందులో పని చేసే జర్నలిస్టులు ఆసంస్థల దిశా నిర్దేశంలో పని చేయాల్సి ఉంటుంది, అయితే జర్నలిస్టులకు కనీసము ప్రాపంచిక దృక్పథం సామాజిక బాధ్యత, రాజకీయ సమకాలీన అంశాలు, పర్యావరణ పరిరక్షణ, రాజ్యాంగము ప్రజాస్వామ్యం, స్త్రీల సమస్యలు అంశాలపై కనీసం పట్టుతో పాటు నైతికత ఉండాలి, మనుషులు బ్రతకడానికి విభిన్న వృత్తులను ఎన్నుకుంటారు, ఆ వృత్తులకు అనుకూలంగానే సమాజంలో గౌరవభావన ఉంటుంది, జర్నలిస్ట్ లు రాజ్యాంగంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలువబడుతారు, అసాంఘిక శక్తులకు, జర్నలిస్టులకు మధ్యన కనీసం నైతిక తేడా లేని దుర్మార్గపు పోకడలు పొడచూపడం జర్నలిస్టు వ్యవస్థకే సవాలు విసురుతోంది. అసలు రానున్న తరాలకోసం జర్నలిస్టు వ్యవస్త ప్రశ్నార్ధకంగా మిగులుతోందా! లేక అంతరించిపోతోందా! అనే అనుమానాలకు తావిస్తోంది ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైయస్సార్సీపి, తెలుగుదేశం పార్టీలకు మధ్యాన రాజకీయవైరం దృఢంగా కొనసాగుతూ.. రెండు పార్టీల్లో అధికారం లో ఏది ఉన్నప్పటికీ ప్రతిపక్షం గా అక్కడ బ్రహ్మండమైన పాత్రను పోషిస్తున్నారు. అయితే భౌతిక దాడులు, హత మార్చుకోవడాలు,కోర్టుల్లో కేసులు,శిక్షలు ఇదంతా పరంపరగా కొనసాగుతోంది. ఇదంతా ఒక ఎత్తైతే.. ఫోర్త్ స్టేట్ గా పిలవడం పడుతున్న జర్నలిస్టులకు రాష్ట్రంలో జరిగే అన్యాయాలు ఆక్రందనలు, స్త్రీల సమస్యలు పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వ ఆస్తులను కాపాడడంలో ప్రత్యేక దృక్పథంతో పాటు, కొన్ని నైతికత తో కూడిన పరుదలను ఏర్పరచుకుంటూ దైవ సమానమైన జర్నలిస్టు వృత్తిలో కొనసాగడానికి భిన్నంగా రాజకీయ జెండాలకు ప్రత్యక్షంగాను పరోక్షంగాను ఉపయోగపడుతున్నారు. వీళ్లు ఛానల్ లో డిబేట్ లల్లో మాట్లాడుతున్న తీరు మేతకు అనుకూలంగా కూతలుకూసే కూలి కిరాయి గాళ్ళను తల పుస్తున్నారు, ఎంత గడ్డి మేసినామాత్రం, పశువుల కంటే హీనంగా మనిషి తాత్వాన్ని కోల్పోతున్నారు. స్వామి మనస్సు గెలువడానికి కనీసం జ్ఞానం ఉండాలి అనే సోయిని మరిచి పోతున్నారు. జ్ఞానం తో చేయవలిసిన పవిత్రమైన జర్నలిస్ట్ వృత్తిని ఉత్త షరీరాలతో కొనసాగుతున్నారు, వాడో విశ్లేషకుడు, వీడో యాంకర్, సిగ్గు లేక పోతే సరే కల్లు కాంపౌండ్ కాడ కొట్లాటలాగా డిబేట్ ఉంటుందా! ఓపెన్ గా జనం చూస్తున్న ఛానల్ లో ఏకంగా అమరావతిని వేశ్యల రాజధాని అని విశ్లేషకుడు కృష్ణం రాజు అన్నప్పుడు కనీసం జ్ఞానం ప్రదర్శించి కండించకుండా ఔను అంటూ డిబేట్ ను కొనసాగించారు. హిందూ మహిళలు, క్రిస్టియన్ మహిళలు, ముస్లిం మహిళ లలు అనే మాటలను కూడా యాంకర్ కొమ్మినేని నోటిదూలను ప్రదర్శించి నట్లు కూడా తెలుస్తోంది..

**ఈ వ్యాఖ్యలు జెగుప్సాకరం హేయం**
**బాధ్యులపై చర్యలు తీసుకోవాలి: వెంకయ్య నాయుడు**

అమరావతిపై చేసిన జిగుబ్సాకరమైన వ్యాఖ్యలు అత్యంత దారుణమైనవి ఏజీయమైనవి సభ్య సమాజం సహించలేనివి అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు సోమవారం ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు అమరావతి ప్రాంతంలో వ్యవసాయమే ప్రధాన వృత్తిగా ప్రవృత్తిగా జీవనం సాగిస్తూ భవిష్యత్ తరాల కోసం రైతులు చేసిన త్యాగాలు నిరుపమాన మైనవి అలాంటి రైతులను ముఖ్యంగా మహిళామూర్తులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు కిరాతకమైనవి,క్రూరమైనవి ఆడబిడ్డల ఆత్మగౌరవానికి భంగం కలిగించడం క్షమించరాని నేరం అందుకు బాధ్యులైన ప్రతి ఒక్కరి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

**నిరసనలు ఫిర్యాదుల వెల్లువ :**

జగన్ మీడియా తీరుపై రాష్ట్రవ్యాప్తంగా మహిళల నిరసనలు రోజురోజుకు తీవ్రమైతున్నాయి జగన్ పత్రిక కార్యాలయం ఎదుట ఆందోళన చేపడుతున్నారు ఇదే సమయంలో ఇప్పటికే 60 కి పైగా పోలీస్ స్టేషన్లో మహిళా సంఘాలు ప్రజా సంఘాలు కృష్ణంరాజు కొమ్మినేని సాక్షి యజమానిపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు చేస్తున్నారు. పెద్ద ఎత్తున మహిళలు చీపిళ్ళు చెప్పులు చాటలను చేత భూని సాక్షి జర్నలిస్టు కొమ్మినేని జర్నలిస్టు కృష్ణరాజుకు దేహశుద్ధి చెయ్యాలనే ప్రయత్నంలో ఆగ్ర ఆవేశాలతో ఊగి పోతున్నారు దిష్టిబొమ్మల రూపంలో చెప్పులతో కాళ్లతో తన్నుతో సాక్షి ప్రతులను తగిలేస్తున్నారు

**తెలంగాణ రాష్ట్రంలో కొన్ని జర్నలిస్ట్ సంఘాల తీరు విడ్డూరం:**

మేతకు అనుకూలంగా నైతికతను కోల్పోయి స్త్రీలపట్ల కనీసం పూజ్య భావన కోల్పోయి కారుకూతలు కూసిన కంపు ఎనలిస్టు కృష్ణం రాజు యాంకర్ కొమ్మినేని అరెస్టు లను నిరసిస్తూ.. ప్రత్యేకించి తెలంగాణ లోని కొన్ని జిల్లాల్లో ముక్యంగా అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన సెగలు లేపారు అనేది ఆసక్తి చోటుచేసుకుంది. అయితే జర్నలిస్ట్ సంఘాలకు కూడా రోజు రోజుకు ఓ దృక్పథం లేకుండా పోతోంది అనే ఆందోళన, అభిప్రాయాలు కొనసాగుతున్నాయి

# యుద్ధలాభం ఆయుధ వ్యాపారులకే



పహల్గామ్ ఉగ్ర దాడి తరువాత సంభవించిన పరిణామాలు విస్తృత చర్చకు దారితీశాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను కూడా స్వాధీనం చేసుకోడమే తమ ధ్యేయమన్న బీజేపీ నాయకుల సారథ్యంలో భారత్ వెనక్కి తగ్గిందనే ప్రచారం సాగింది. దీనిని తుడిచిపెట్టడానికి ఆపరేషన్ సిందూర్ విజయాన్ని చాటుతూ దేశమంతా ఊరేగింపులు జరిగాయి. వాస్తవంలో పూర్తిస్థాయి యుద్ధం దరిదాపులకు వెళ్లిన భారత, పాకిస్థాన్‌లు ఉన్నపళంగా ఘర్షణలను విరమించుకున్నాయి. ఇది సిమ్లా ఒప్పందం మేరకు రెండు దేశాల మధ్య చర్చల ద్వారానే జరిగిందని తాజాగా ప్రకటించుకున్నప్పటికీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చొరవతోనే యుద్ధం ఆగిందన్న సమాచారం మెరుపు వేగంతో వ్యాపించింది. అప్పుడు దానిని రెండు దేశాల పాలకులూ తక్షణమే ఖండించలేదు. యుద్ధమే జరిగితే సంభవించబోయే ఘోర పరిణామాల గురించి వివరించనక్కరలేదు. అటువంటి భయానక స్థితిని తొలగించినందుకు, భారత పాకిస్థాన్ పాలకులను ఇందుకు ఒప్పించినందుకు అమెరికా అధ్యక్షుడిని అభినందించడంలో తప్పు లేదు. అయితే ఇంతటితో యుద్ధ భాష ఆగకపోడమే ఆందోళనకరం. పరస్పరం పిప్పి, పిండి చేసుకోవాలన్న ‘మీసాల’ మెలివేత కొనసాగుతూనే ఉంది. ఇది రెండు దేశాల పాలకులు తమ ప్రజల్లో పొరుగు దేశం పట్ల ద్వేషాన్ని మరింతగా పెంచి రాజకీయంగా లాభపడడానికి పాటిస్తున్న వ్యూహమే. దీనివల్లనే శాశ్వత చర్చలకు ఆటంకం కలుగుతున్నది. ఇక్కడే మరొక బాధాకర పరిణామం%–%1971లో బంగ్లాదేశ్ అవతరణకు దారితీసిన యుద్ధంలో అమెరికాను సైతం ధిక్కరించిన ఇందిరాగాంధీతో మోదీని పోల్చుతున్నారు. తూర్పు, పశ్చిమ పాకిస్థాన్ల మధ్య తలెత్తిన ఆ యుద్ధం వల్ల లక్షలాదిమంది తూర్పు పాకిస్థానీయులు మన దేశంలోకి పారిపోయి రాడంతో ఇందిరాగాంధీ భారత దళాలతో ముక్తిబాహినిని సృష్టించి బంగ్లాదేశ్ అవతరణకు తోడ్పడ్డారు. అయితే ఆ యుద్ధం వల్ల సంభవించిన మానవ శోకం చెప్పనలవి కానిది. మోదీ పాకిస్థాన్‌ను ఆ విధంగా ఓడించ లేకపోయారని అనడం యుద్ధ పిపాసనే సూచిస్తున్నది. ఇది తమ ఓటు బలాన్ని తగ్గిస్తుందని, చేరువలో ఉన్న బిహార్ ఎన్నికల్లో దెబ్బ తింటామని బీజేపీ భయపడుతున్నది. అంతేగాని పూర్తి స్థాయి యుద్ధానికి వెళ్లకుండా నిగ్రహం పాటించినందుకు సంతోషించడం లేదు.

## డ్రంక్ డ్రైవ్ నిర్వహించిన ఎస్సై ఎ ప్రవీణ్ కుమార్



**ఎల్కతుర్తి, జూన్ 11**

బుధవారం నాడు జాతీయ రహదారి సిద్దిపేట రోడ్డు ఎస్ బి ఐ బ్యాంక్ ముందు సాయంత్రం వాహన తనిఖీలు, డ్రంక్ డ్రైవ్ నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడిప వద్దని తెలిపారు.వాహనాలు నడిపే వాహన దారులు వారి బండి రిజిస్ట్రేషన్, లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలు వెంట ఉండేటట్టు చూసుకోవాలని హెల్మెట్ దరించాలని తెలిపారు. హెల్మెట్ ధరించటం వల్ల ప్రాణాలను కాపాడుకోవచ్చని అన్నారు. పెండింగ్ చాలాన్లు తనిఖీ చేశారు. డ్రంక్ డ్రైవ్ లో పట్టు బడిన వారిని కేసు బుక్ చేశారు. లైసెన్స్ లేని వాళ్ళు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీస్కుంటామని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లి తండ్రుల మీద చర్యలు తీస్కుంటామని అన్నారు.ఈ తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ విఠల్ రావు, కానిస్టేబుల్ లు భాస్కర్ రెడ్డి, సుమన్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## కారును ఢీకొట్టిన ట్రావెల్స్ బస్సు..
# ముగ్గురు యువకుల మృతి

**నలుగురికి తీవ్ర గాయాలు.. రంగారెడ్డి జిల్లా యాచారంలో ఘటన**

**యాచారం, మూసాపేట, జూన్ 11:**

స్నేహితుడి పుట్టిన రోజు వేడుకలకు వెళ్లి తిరుగు ప్రయాణమైన యువకులు ప్రయాణిస్తున్న కారును ఓ ట్రా వెల్స్ బస్సు ఢీకొనడంతో ముగ్గురు మరణించగా, నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల మండలం గుడిబండకు చెందిన వాస సాయితేజ, పవన్‌కుమార్, రాఘవేందర్, శివకుమార్‌గౌడ్, సాయికుమార్, మేకల సందీప్, శివకుమార్ స్నేహితులు, దాయాదులు. వీరంతా హైదరాబాద్‌లో ఉద్యోగాలు చేసుకుంటున్నారు. అయితే, తమ స్నేహితుడు వాస శివకుమార్ పుట్టినరోజు వేడుకల కోసం వీరంతా మంగళవారం నల్లగొండ జిల్లా దేవరకొండ సమీపంలోని వైజాగ్‌కాలనీకి వెళ్లారు. వేడుకల అనంతరం తిరిగి వస్తుండగా అర్ధరాత్రి యాచారం మండలం మాల్ వద్ద వీరి కారును ఎదురుగా వస్తున్న ట్రావెల్స్ బస్సు బలంగా ఢీకొట్టింది. దీంతో కారులోని ఏడుగురిలో సాయితేజ(24), పవన్‌కుమార్ (26), రాఘవేందర్ (22) అక్కడికక్కడే మరణించారు. తీవ్రంగా గాయపడిన నలుగురిని ఆస్పత్రులకు తరలించారు. మృతుల్లో ఒకరైన పవన్ కుమార్(26)కు భార్య వరలక్ష్మి, కుమార్తె దీక్షిత(1), తల్లిదండ్రులు ఉన్నారు. కాంక్రీట్ మిషన్ ఆపరేటర్‌గా పని చేసే పవనే ఆ కుటుంబానికి ఆధారం. పవన్ భార్య వరలక్ష్మి ప్రస్తుతం నిండు గర్భిణి. ఇక, సాయితేజ డ్రైవర్‌గా, రాఘవేందర్ కోళ్ల పరిశ్రమలో పని చేస్తున్నారు.

# ప్రభుత్వోద్యోగులు జవాబుదారీగా ఉండాలి



పబ్లిక్ సర్వెంట్లు అధికార దుర్వినియోగం, చట్టాలు నిర్వీర్యం చేయకుండా నిరోధించడానికి ఆటంకం కలిగిస్తున్న ‘సదుద్దేశ్య చర్యలకు రక్షణ’ పేరుతో అవినీతి నిరోధక చట్టం, నేర విచారణ చట్టం తదితర చట్టాలలో ఉన్న నిబంధనలను రద్దు చేయాల్సిన అవసరం ఉంది.పాత–కొత్త భూ సమస్యలు, ఇతర సమస్యల పరిష్కారం కోసం నిత్యం బాధితులు మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులను ఆశ్రయిస్తున్నారు. వీరు ఆ అర్జీలను సంబంధిత అధికారులకు తగు చర్యల నిమిత్తం పంపిస్తున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారుల స్థాయిలో నిర్ణయం తీసుకోవాల్సిన సమస్యల కోసం కొద్ది సంఖ్యలో ప్రజలు వీరి వద్దకు రావాలి. దానికి విరుద్ధంగా చిన్న సమస్యల నుంచి పరువు–మర్యాదలు, జీవన్మరణ సమస్యల దాకా వీరి వద్దకు వచ్చి మొరపెట్టుకుం టున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రతి చిన్న పనికీ రాజకీయ జోక్యం, పని భారం, వ్యక్తిగత ప్రయోజనాలు ప్రభావం చూపిస్తున్నాయి. వాస్తవానికి పబ్లిక్ సర్వెంట్లలో అధిక శాతం సేవాభావంతోనే విధులు నిర్వహిస్తున్నారు. కాని దారితప్పిన కొంతమందితో ప్రభుత్వ సేవకుల పరువుప్రతిష్ఠలు దిగజారుతున్నాయి. పబ్లిక్ సర్వెంట్లు అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ తమ సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కరించడం లేదని ప్రజలు వాపోతున్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉద్యోగులు ప్రజల్ని వేధిస్తున్నారు. పబ్లిక్ సర్వెంట్లకి ‘రక్షణ’ పేరుతో ఉన్న నిబంధనలు వారికి కవచాలుగా ఉన్నాయి. ఒక ఉద్యోగి నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత గడువులో తన విధి నిర్వహిస్తే అందుకు తగిన ఆధారాలు ఉంటాయి. చేయని నేరాలను అంటకట్టి తప్పుడు కేసులు పెట్టే బాపతు సామాన్య ప్రజానీకంలో నూటికి ఒక్కరు ఉంటారు. ఆ సందర్భంలో అన్ని రుజువులు పబ్లిక్ సర్వెంట్లకు అందుబాటులో ఉంటాయి. కాబట్టి నిరూపించుకుని, బయటపడడం సులువు. ప్రభుత్వోద్యోగి అధికార దుర్వినియోగాన్ని లేదా చట్టం నిర్వీర్యం చేయడాన్ని నిరూపించాలంటే సామాన్య ప్రజానీకానికి చాలా కష్టమైన పని. అందువల్ల మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు తమ వద్దకు వచ్చే ఫిర్యాదులు పరిష్కారం చేయడంతో పాటు అసలు తమ వద్దకు సమస్య వచ్చేదాకా పరిష్కారం చేయకపోవడానికి కారణాలు ఏమిటో అధికారుల నుంచి సంజాయిషీ కోరాలి. అందులో నిర్లక్ష్యం లేదా కారణాలు సరిగా లేకపోతే వారిపై శాఖాపరమైన చర్యలకు ఉపక్రమిస్తే, భవిష్యత్తులో ఈ తప్పిదాలు పునరావృతం కావు.